Reg. No. 1118

విడిపత్రిక అణాన్నర.

ఆంధ్రపత్రిక

315986

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS. FRIDAY, 9-6-1944 No 60

టాంజీరులోని జర్మను ప్రతినిధి నిష్క్రమణం

లండను, జూను 7:

నేడు కామన్సుసభలో విదేశాంగమంత్రియగు యీడెనుగారు ఇట్లు చెప్పిరి: —

టాంజీరులోని జర్మను కౌన్సులు కార్యాలయము ఖాళీచేయబడెను. ఇటీవల స్పెయిను తో బ్రిటిషువారు చేసికొన్న ఒడంబడిక ప్రకారంగా, యీ జర్మను ప్రతినిధి స్పెయినుముఖ్యనగరంలో గాని, స్పెయిను అధికారానికి లోబడి యున్న ప్రాంతంలో గాని ఉండకూడదు. టాంజీరులోని జర్మను కౌన్సులు జనరలు ఆఫీసులోని ఒకరిద్దరు సుపాస్తాలుతప్ప మిగిలిన ఉద్యోగస్థులందరూ అనటినుండి వెళ్లిపోయిరి. ఇంకా మిగిలినవారుకూడా త్వరగా అచటినుండి ఖాళీచేసి వెళ్లిపోవలెనని స్పెయిను ముఖ్యనగరమైన మాడ్రిడులో నున్న బ్రిటిషు రాయబారియున్నూ టాంజీరులోని బ్రిటిషు కౌన్సులు జనరలున్నూ స్పెయిను అధికారులను ఒత్తిడికి చేస్తున్నారు.

రోముకు ఉత్తరంగా భీకరపోరాటం

ఇటలీ, జూను 7:

రోముకు యీశాన్యంగా నేడు పోరాటం అతి దారుణంగా జరుగుతోంది. రోముకు వాయవ్యంగా 10 మైళ్లదూరంలో జర్మను సేనలు నిన్న పారిపోవుచుండెను. పారిపోవుచున్న జర్మనుసేనలను వెంటాడి అమెరికనుసైన్యం తరుముచున్నది. జర్మను సైన్యంతో సంఘర్షింపవలెనని ప్రయత్నిస్తోంది. జర్మనుసేన గమనవేగం తగ్గించి ఒక స్థావరంలో నిలువబడి కొంతవఱకు పోరాడవలెనని ప్రయత్నించుచున్నది. ఇంతవరకు అమెరికను సేనకు 18 వేలమంది జర్మనులు ఖైదీలుగా పట్టువడిరి. ఉత్తరంగా పురోగమించుచున్న మిత్రసేన లిప్పుడు బ్రాసియానో సరస్సుకు 5 మైళ్లదూరంలో ఉన్నాయి. రోము నగరానికి పడమరగా ముందంజవేసిన మిత్రసేనలు పైబరునదికి ఎగువగా 5 మైళ్లు వెళ్లిరి. వాయవ్యంగా 10 మైళ్లు వెళ్లిరి.

బ్రిటిషు అష్టమసైన్యం ఉత్తరంగా రోముకు తూర్పుగా పర్వతములగుండా పోవుచున్నది. అమెరికను సైన్యం సివిటా వీనియా అనే ప్రదేశానికి ముందంజ వేస్తున్నది. అది రోము నగరానికి సంబంధించిన కోస్తా లేవు పట్టణము రోముకు 40 మైళ్ల దూరములో ఉంది. వెబెర్నోవైపుగా ఫ్లారెన్సు రోడ్డు మీదుగా బ్రాసియానో సరస్సు వెనుకగా జర్మనులు పారిపోవుచున్నారు.

జర్మను ప్రకటన

జర్మనుప్రభుత్వ మిట్లు ప్రకటించెను:— కోస్తా రస్తాకు యిరువైపుల విస్తరించవలెనని మిత్రసేనలు చాలా పెద్ద టాంకు దళములతో జర్మను సైన్యశ్రేణిని ఛేదించుటకు ప్రయత్నించుచున్నవి. రోముకు ఉత్తరంగా మనసేనలు కొంత ప్రతిఘటించినప్పటికీ మిత్రసేనలు ముందుకు చొచ్చుకొని రాగల్గెను. టిబోలీకి పడమరగాను, రోముకు తూర్పుగాను తీవ్రపోరాటములు జరుగుచున్నవి. అమెరికను విమానాలు రుమేనియాలోని లోవెలస్టీ ప్రాంతంమీద తీవ్రంగా బాంబులు వేసెను. అమెరికను సేనలు రోముకు 10 మైళు ఇరువైపుల విస్తరింపగల్గెను.

బ్రిటను బాసట: సూన్ నమ్మకం

లండను, జూను 7:

సర్ ఫిరోజ్ ఖాన్ నూనుగారు ఎమెరికి అధ్యక్షత వహించిన రాయల్ ఎంపైర్ సొసైటీలో మాట్లాడుచూ ఇలా ఇల్లా చెప్పారు: 'బ్రిటను ఓడిపోవాలి' అని 40 కోట్ల భారతీయుల్లో ఎవ్వరూకూడా కోరరు. బ్రిటను విజయమే భారత విజయం! వంటకాగా ఇండియా ఎప్పుడూ నిలవలేదు. బ్రిటిషు కామన్వెల్త్ భారతదేశానికి శ్రీరామరక్ష. క్రిప్సు ప్రతిపాదనలవల్ల బ్రిటిషు సంకల్పం విదితమవటంవల్లనే భారతదేశంలో ప్రస్తుతం శాంతి నెలకొనినది. కాంగ్రెసు నాయకులు నిరాకరించినా అది ఇంకా బ్రిటను రద్దు చెయ్యలేదు.

చాంగ్షానగరం చైనాసేనల వశం

చుంకింగు, జూను 7:

చైనా ఆగ్నేయభాగంలో విహూనాను పరగణా ముఖ్యపట్టణమైన చాంగ్షానగరం ఇంకా చైనాసేనల వశమందే యున్నది. జపానువారి అగ్రసేనలు నగరానికి 6 మైళ్లు వాయవ్యంగా ఉన్నారు.

చాంగ్షానగరం జపానువశమైనప్పటికీ, హూనానురంగంలో చైనా బలమునకు నష్టములేదని చైనా సైనిక ప్రతినిధి అన్నాడు.

జాసీవద్ద కొలది పోరాటం

మాస్కో, జూను 7:

రుమేనియా సరిహద్దులలోని జాసీవద్ద ఉత్తరంగాను వాయవ్యంగాను జర్మనులు కొలదిగా ఎదురుదాడులను సల్పిరి. కాని రష్యనులు జర్మను టాంకుదళములను వెనుకకు తరిమివేశారు.

ఐసెన్‌హోవర్ పర్యటన

చానల్ మీదుగా ఐసెన్ హోవర్ బీచ్‌హెడ్ (మిత్రబలస్థావరంకద్దకు) ఒక యుద్ధనౌకలో ప్రయాణం చేశాడు.

ఇంఫాల్ రంగంలో శత్రుల కొత్త వ్యూహం

కొహిమారంగాన రెండుగ్రామాలను మిత్రసేన లాక్రమించినవి

సింహళం, జూన్ 7: కొహిమారంగాన శత్రువు ఇంకా వెనక్కి తగ్గటం, రెండుగ్రామాలు మిత్రసేనలు పట్టుకోవటం, ఇంఫాల్ రంగంలో చెదరిపోయిన సేనలతో శత్రువు కొత్తవ్యూహం తీర్చటం. మిట్కినాలో వుజ్జీలు సమమౌతూన్నట్లుండటం—ఇవీ ఇవాళ యుద్ధ విశేషాలు.

బియాకు దీవిలో అమెరికను విజయం

నైరృతిపసిఫిక్కు, జూను 8:

జూను 7 వ తేదీ ఉదయము బియాకు దీవిలో మోక్నోరు విమానాశ్రయమును అమెరికనులు ఆక్రమించారు.

ఆగ్నేయ ఆసియా కమాండు ప్రకటన ఇల్లా చెబుతోంది:—

కొహిమారంగంలో తగిలిన బొప్పులు తడుముకుంటూ శత్రువు త్వరత్వరగా వెనక్కి తగ్గిపోతున్నాడు. మన గస్తీ సేనలు వాడి పరుగును అందుకోలేకుండా వున్నాయి. మన అగ్రసేనలు కొహిమాకు ఆరు మైళ్లలోవుండే చక బామాను, 14 మైళ్లలో వుండే చోజూమీని ఆక్రమించుకున్నాయి. అరదురాకొండవద్ద ఒక శత్రు స్థావరాన్ని పట్టుకున్నాం.

శత్రు హస్తగతమైన ఒక గ్రామంపై దాడివెడలి ప్రథమ లక్ష్యాల సాధించాం. ఇంకా పోరాటం సాగుతోంది. ఇంఫాల్-ఉఖ్రుల్ రస్తా పరిసరాల్లో ఒక శత్రుయుతాన్ని నాశనంచేశాం. మిట్కినా దక్షిణ దిశను కొంచెం ముందుకువచ్చాం. వైరృతిని ఒక శత్రుదాడిని తరుమగొట్టాం. కాలేమంగిపై మన సేనలు కమ్ముకు వస్తున్నాయి.

ఇంఫాల్ రంగంలో శత్రు కేంద్రీకరణ భారతసేన పరిశీలకుడు ఇల్లా వ్రాస్తున్నాడు: ఇంఫాల్ ఈశాన్యాన ఇరిల్ లోయలో శత్రుసేనలు చెదరు చెదరుగా సంచరిస్తున్నాయి. చెదరియున్న శత్రు సేనలు కేంద్రీకరించబడుతున్న సూచనలు గోచరిస్తున్నాయి. ఉఖ్రుల్ రస్తాన 20 మైళ్ల లో ఒక వెన్నెలరాత్రి శత్రువులు రక్షణ స్థానాలు నిర్మించుకొంటున్నారు. మనవి మూడుముఠాలు వెళ్లి అమాంతంగా వాళ్లపై ఘిరంగులు కాల్చుమొదలెట్టినయి. పదిమంది శత్రువులుమాత్రం ప్రాణాలతో బయటికి పోగలిగారు. అయితే మళ్లీ కొంతమందిని వెంటబెట్టుకు మాడుపొర్లు గట్టిగా మనపై దెబ్బతీశారు. మనమందు అయిపోయింది. మనం చక్కగా తిరిగివచ్చేశాం. అక్కడ కూడ ఆ ప్రాంతాల్లో సంఘర్షణలు జరిగినయి. మనవాడు ఒక్కడుమాత్రం గాయపడ్డాడు. మరో ముఠా పై శత్రువు ఏమరుపాటున వచ్చి పడ్డా వాళ్లను మాయజేసి, ఒక్కడూగూడా నష్టపోకుండా పారిపోయివచ్చాం.

ఇక కొహిమాప్రాంతాల నాగా గ్రామంనుంచి నాల్గుమైళ్లు శత్రువు పోయాడు. ఫిడీమీదాకా మనగస్తీసేనలు చుట్టివస్తున్నాయి. కొహీమా పదిమైళ్లలో వున్న ఝూలాకొల్వ కటూ ఇటూ శత్రువు తన స్థావరాల నేర్పరచుకొంటున్నట్లుంది.

ఐరోపా ప్రాంతంలో మిత్రబలములు దిగుతవని జర్మనుల నిరీక్షణ

లండను, జూన్ 7:

సెంట్రల్ మాలో ప్రాంతంలో, సీన్, సోమ్ నదీ ముఖద్వారాల మధ్యభాగంలో మిత్రరాజ్య బలాలు దిగుతవని జర్మనులు నిరీక్షిస్తున్నారని పారిస్ రేడియోలో ప్రకటించారు.

నార్మండ్ ద్వీపకల్పం పడమటి కోస్తాలో మిత్రరాజ్య దళాలలో ఒక డివిజను సైన్యం దిగెనని జర్మను వార్తాసంస్థ ప్రకటించింది. (2-వ పేజీలో)

కేన్ పరిసరాలలో భీకర సంగ్రామం

అట్లాంటిక్ రక్షణల్లో కీలకప్రదేశాలవిధ్వంసం

మిత్రసేనలు 240 చదరపు మైళ్ల విస్తీర్ణంగల కేంద్రాన్ని ఏర్పరచుకొనినవి

ఫ్రాన్సులో దండయాత్రసేనలు దిగిన అన్ని ప్రదేశాలలోను శత్రువుల ప్రతిఘటన అధికంగవున్నదనియు కేన్‌నగర పరిసరాలలో ఉభయసేనలకు తీవ్రమగు యుద్ధం జరుగుచున్నదనియు నేటిదినం వచ్చినవార్తలు తెలుపుచున్నవి. చెర్బుబర్గునుండి పారిసుకుపోవు రైలుమార్గంలో కోస్తాకు 5 మైళ్ల దూరంలోవున్న బియోనగరం మిత్రసేనల వశమైనదనియు పెక్కువోట్ల బాయోకెను రస్తాను మిత్రసేనలు దాటినవనియు ప్రకటింపబడినది.

ఆర్నినది ప్రాంతాన 20 మైళ్ల వెడల్పు 12 మైళ్లు నిడుపుగల కేంద్రాన్ని మిత్రసేనలు స్థాపించుకొనినవి.

యుద్ధం ప్రారంభదశలోనే అట్లాంటికురక్షణ శ్రేణిలోని కీలకప్రదేశాలు భగ్నమైనట్లు స్టాకుహోం నుండి జర్మనీ అధీనమునందున్న ఒక వార్తాసంఘపు ప్రకటన తెలుపుచున్నది.

లండను, జూను 7:

డోవర్ జలసంధిమీదుగా పాడి శెలప్రాంతంలో మిత్రబలములు సేనదయం దిగినవి. జర్మన్ నౌకాబాటు ఫిరంగులు మిత్రరాజ్య నావలపై కాల్చినవని బెర్లిన్ అధికార్లప్రకటన. ఉత్తరాన్నుండి డోవర్ - కెలే జలసంధి ప్రాంతాన్ని జర్మన్ నౌకలు సమీపించినవి. జర్మన్ నౌకాఫిరంగుల కాల్పులవలన కోస్తా అనేక మైళ్ల దూరం కంపించింది. 80 నిముషాల సేపు ఫిరంగులు ఏకధాటిగా ప్రేలినవి.

కేన్ సమీపంలో వంతెనలు వశమైనవి

న్యూయార్కు, జూను 7:

కేన్ ఉత్తరాన వంతెనలను బ్రిటిష్ ఆరవ (విమానాలద్వారా దిగిన) డివిజన్ వశపరచుకున్నది. ఈ వంతెనలు పదిలంగా ఆ డివిజను అధీనంలోనే వున్నవి.

అమెరికా, బ్రిటిషు సైన్యాలు కలిసి కోస్తాలో 20 మైళ్ల వెడల్పుగల ప్రాంతాన్ని ఆక్రమించినవనీ, ఫ్రెంచి గడ్డలోకి 12 మైళ్లు పురోగమించినవనీ నేషనల్ బ్రాడ్‌కాస్టింగు కంపెనీ వ్యాఖ్యాత ప్రకటించాడు.

బాయో వశమైనదనీ, బాయో- కేన్ రస్తాను మిత్రబలములు చాలచోట్ల దాటినవనీ యుద్ధరంగ కార్యాలయం వెంటవున్న రాయిటర్ ప్రత్యేక విలేఖరి వార్త. చెర్బుబర్గునుంచి పారిస్‌వరకు గల రైలుమార్గంలో బాయో ముఖ్యమైన ప్రదేశం.

డోవర్ జలసంధిపై గల వాతావరణములో గొప్ప మార్పు వచ్చింది. ఆకాశములో మేఘాలు చాలా వరకు పోయినవి. సూర్యరశ్మి బాగా వచ్చింది. వాయవ్యాన్నుంచి వచ్చే వాయువుతీవ్రత కొంచెం తగ్గింది. నిన్న రాత్రి చీకటి పడేవేళ వర్షము పడింది. నిన్న కోస్తాలో గాఢాంధకారంగా వుండినది.

జర్మన్ ప్రకటన

లండను, జూను 7:

మిత్రరాజ్యబలములు నార్మండ్ తీరంలో హావర్, చెర్బర్గు మధ్యలో కొన్ని స్థావరములను వశంచేసుకున్నవనీ, ఓర్న్ నదికి ఇరువైపులా, కౌరెంటాన్ ఉత్తరాన తీవ్రమైన సంఘర్షణలు జరిగినవనీ జర్మనీ అధికారప్రకటనలో పెల్లడించారు.

అట్లాంటిక్ రక్షణశ్రేణిలోని కీలక ప్రదేశాలు కొన్ని ఈవరకే హతమైపోయినవని జర్మని అధీనమునందున్న స్కాండినేవియను, సంఘపువార్త తెలుపుచున్నది.

మిత్రబలముల డివిజన్లు రెండో లేక అయిదో అదనంగా వచ్చి ఫ్రెంచి కోస్తాలో దిగినవని జర్మను వార్తాసంస్థ ప్రకటించింది:

మిత్రబలములు అన్ని తీరములందు జర్మనులను నిశ్శేషం చేసినవని రూఢిగా తెలుస్తున్నది. ఈ వేళ తెల్లవారిగట్ల విమానాల ద్వారా సేనలను పెద్దయెత్తున దింపడం ఆరంభమైంది. చర్యలు అనుకున్నట్టే సకాలంలోనే జరిగిపోయినవి. జర్మను బలములు గట్టిగా ఎదురు దెబ్బలు తీయడానికి సంసిద్ధమవుతున్నవి.

ఫ్రాన్సు ఉత్తరకోస్తాయందలి శత్రుస్థావరములపై బుధవార మంతయు మిత్రవిమానాలు ఎడతెరిపి లేకుండ దాడులు సలిపినవి. 24 గంటలలో దాడులు సలిపిన విమానాల ప్రయాణాలు 13 వేలకుపైగ యుండునని అంచనా వేయబడినది. విమానాల ప్రయాణానికి వాతావరణం ఎంతో అనుకూలంగ నుండెను.

కమ్యూనిస్టుల దౌర్జన్యం

శ్రీ కల్లూరి సుబ్బారావు ప్రకటన

ఏలూరు, జూను 6:

పోతునూరులో జరిగిన పశ్చిమగోదావరి జిల్లా రైతుమహాసభలో బూదరాజు రాజఘోషణరావుగారు ప్రత్యేకంగా ఒక జిల్లా రైతుసంఘాన్ని ఏర్పాటుచేయాలని ఒక తీర్మానాన్ని ప్రతిపాదించగా కొందరు కమ్యూనిస్టులు ప్రేక్షకస్థానములనుండి అల్లరిచేయ నారంభించిరి.

ఈ దౌర్జన్యచర్యపై మహాసభ కర్తృతవహించిన శ్రీ కల్లూరి సుబ్బారావుగారు ఇలా ప్రకటించుచున్నారు.

పశ్చిమగోదావరిజిల్లా రైతుమహాసభ ఏలూరు తాలూకా పోతునూరు గ్రామంలో జయప్రదంగా జరిగింది. జిల్లాలోని పలుతావులనుండి రైతులనేకు లరుదెంచియుండిరి. శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు సభ ప్రారంభించుట మరింత వన్నె దెచ్చినది. సభలో అన్నిపార్టీలవారూ కలసి రైతుల బాగోగులు విచారించుకొనుట కడుముదావహము. సభలలో ఏర్పాటు చేసిన ప్రదర్శనములు సభాకార్యక్రమానికి శోభ లెచ్చినవి. అందులో ప్రదర్శించిన పూళ్ళచేతిక్రర్రలు, ఏలూరు రత్నకంబళ్ళు కద్దరు పరిశ్రమల నైపుణ్యం సాగడతగినది. సభాకార్యక్రమము జరుగుచుండగా, ఇంతవరకూ రైతుసంఘం పేర వ్యవహరించుచుండిన సంఘము రైతుల కుపకరించుట లేదని అభిప్రాయపడుతూ ఆ సంఘము రద్దుచేస్తూ తెచ్చిన తీర్మానంపై చర్చ జరుగుచుండగా, ఆ రైతుసంఘము వారున్నూ, వారికి దోస్తీగావచ్చిన కమ్యూనిస్టులున్నూ గిర్రోలుపెడుతూ అల్లరి లేవనెత్తినారు. మహాసభ స్వచ్ఛందసేవాదళం వారెంతవారించిననూ వినక వారు ప్రత్యేక పూరికులై ఒకజట్టుగా కేకలువేసికొంటూ సభనుండి వెడలిపోయారు. మరల కొంత కాలానికి కర్రలతోవచ్చి, సభాద్వారంపై పడి ద్వారముకడ కట్టిన అట్టలంపెకికినారు. దానిని వారించుటకు వెళ్ళిన వాలంటీర్లను, అల్లరి మంచిది కాదని వారింపవచ్చిన మధ్యవర్తుల కర్రలతో బాదినారు. అప్పుడు జరిగిన పోరాటం సభా వ్యవహారములకు కొంత ఆటంకం కలిగిననూ, అదియొక పాఠమును నేర్పినది. కమ్యూనిస్టు తత్వములోని అందులో ముఖ్యముగా స్టాలిన్ తత్వములోని శత్రు దండన తత్వాన్ని, కమ్యూనిస్టులు ప్రదర్శించారు. మహాత్మా గాంధీతత్వంలోని అహింసా స్వరూపమును, "పాడిచిన, కొట్టిన, తిట్టిన పడుచుందురు గాని పరమ భాగవతులు తా మొనబడరు మాకుచేయగ" అను భాగవతతత్వాన్ని స్వచ్ఛందసేవాదళం వారు దెబ్బలుతిని, ధైర్యంతో ఓజువుచేశారు

'క్విట్ ఇండియా తీర్మానం' మహాత్ముని అభిప్రాయం

ఈసరికి రాజప్రతినిధికి తెలిసి ఉంటుంది

త్వరలో పూనాకు గాంధిజీ ప్రయాణం

(స్వకీయవిలేఖరి)

బొంబాయి, జూను 7:

తనకు సుమారుగా స్వాస్థ్యము చేకూరుటచేత, ఈ ఋతువులో నత్యంతరమణీయమైన శీతోష్ణస్థితికి ప్రసిద్ధిగాంచిన పూనా నగరమునకు వెళ్లుటవసరమని మహాత్ముడు భావించుచున్నాడు. డా॥ బి. సి. రాయ్, డా॥ గిల్డరుగారల సలహా నైకొన్నమీదట వారమురోజులలో మహాత్ముడు పూనా వెళ్లవచ్చును.

సముద్రతీరప్రదేశ మగు జుహూలో ఎప్పుడు పట్టిన నప్పుడు వర్షములు ప్రారంభము కావచ్చును. కనుక ఎడతెగకుండ మహాత్ము డచ్చట నుండుటవల్ల యెట్టి ప్రయోజనము పుండ దనియు, పూనా వెళ్ళిన యెడల వారి ఆరోగ్యమభివృద్ధి యగుననియు తలపబడుచున్నది.

జూను 15 వ తేదీన జుహూ నుండి పూనా బయలుదేరుటకు గాంధిమహాత్ముడు తాత్కాలికముగ యేర్పాట్లు గావించెనని తెలియుచున్నది.

అ. భా. కాం. సంఘమువారు 'క్విట్ ఇండియా' తీర్మానము గావించిన మీదటను, కాంగ్రెసు నాయకులు అరెస్టయిన మీదటను 1942 సం॥ములో జరిగిన అల్లరులకు కాంగ్రెసువారే బాధ్యులని ప్రభుత్వమువారు గావించిన ఆరోపణలపై మహాత్ముని అభిప్రాయములు రాజప్రతినిధికిప్పటికి సంపూర్ణముగా తెలిసినవను భావమిచ్చట ప్రబలియున్నది.

ఇది యిట్లుండ, నేడు పశ్చిమ భారతదేశ పత్రికలన్నియు అత్యుత్సాహకరమైన యుద్ధవార్తలను ఆకర్షణీయమైన విధమున ప్రకటించియున్నవి. రెండవ రంగవార్తలు తప్ప మరే వార్తలు ఈ వారము ప్రజలకు అభిరుచి కలిగింపనట్లు కనబడుచున్నది.

మహాత్ముడు మొదటిమోతాదు

నేటి ఉదయము మహాత్మునికి కొంకి పురుగు జాడ్యనివారణార్థం మందు ప్రారంభించిరి. మహాత్ముడు మొదటి మోతాదు స్వీకరించినతరువాత రోగలక్షణశాస్త్రిజ్ఞులగు డా॥ గజ్జర్ గారును, డా॥ గిల్డరుగారును మహాత్ముని తో ఒకగంటసేపు గడిపిరి. ఇంక మహాత్మునిస్థితిని సూక్ష్మంగా పరీక్షించి జూన్ 9 వ తేదీన యిచ్చటికి రానున్న డా॥ బి. సి. రాయ్‌గారికి సమగ్రమైన నివేదికను సమర్పించెదరు.

డా॥ రాయ్ బొంబాయికి బయలుదేరిరి

కలకత్తా, జూను 7:

గాంధిజీని పరీక్షించుటకును, గాంధిగారి యితర డాక్టర్లతో సంప్రదించుటకును డా॥ బి. సి. రాయ్‌గారు నేడు బొంబాయికి బయలుదేరి వెళ్లిరి. ఈనెల 13 వ తేదీ వారు కలకత్తా తిరిగివచ్చెదరు.

బంక విరేచనాల చికిత్స ప్రారంభం కానున్నది

బొంబాయి, జూను 8:

కొంకిపురుగు జాడ్యనివారణార్థం నిన్న మహాత్మునికి మందు యిచ్చారు. ఇక రెండు రోజులలో వారికి బంక విరేచనాల చికిత్స ప్రారంభం కానున్నది.

ఏదేని తీవ్రరాజకీయ చర్చలలో పాల్గొనేందుకు మహాత్మునికి యింకా 15 రోజులపాటు పూర్తి విశ్రాంతి అవసరమగునని వైద్యులు అభిప్రాయ పడుచున్నారు. అ. పె.

గాంధి - వైస్రాయి సమావేశం?

బొంబాయి, జూను 5:

గాంధిజీ వైస్రాయిని సందర్శించాలని కోరుతూ లేఖవ్రాసి పంపినాడా అన్న ప్రశ్నకు సమాధానంగా ప్యారిలాల్ ఇలా అన్నారు:

"అది అడగరాని ప్రశ్న సుమా!"

'బొంబయి క్రానికల్'

గుంటూరు, ఒంగోలులో రేషనింగు

గుంటూరు, ఒంగోలు మునిసిపాలిటీలందు జూను 11 తేదీనుండి బియ్యం రేషనింగు ప్రారంభం చేయాలని ప్రభుత్వం వారు నిశ్చయించిరి.

బాంబే మ్యూచుయల్

లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్.

(స్థాపితము: 1871)

హెడ్డాఫీసు: బొంబాయి.

ఇటీవల బొంబాయిలో జరిగిన ప్రేలుడువల్ల సొసైటీ పరిస్థితులను గురించి స్వార్థపరులైన కొంతమంది విపరీతమైన వదంతులను పుట్టించినట్లు మాకు తెలియవచ్చినది. ఈ వదంతులు కేవలము నిరాధారములైనవి. సొసైటీవారు జీవిత భీమా వ్యాపారము మాత్రమే చేయుచున్నారు. అందువల్ల అగ్నిప్రమాదములవల్ల యేర్పడిన ఆస్థుల నష్టమువిషయములో గొప్ప క్లెయిములను చెల్లించవలసిన అవసరమే లేదు. ఆనాటిప్రమాదము కారణముగా మరణముల వల్ల రెండు క్లెయిములు మాత్రమే సొసైటీవారికి చేరినవి. ఆ రెండు క్లెయిములు వెంటనే గమనింపబడుచున్నవి.

బొంబాయి, 29-5-1944

టి. సి. కపూర్, మేనేజరు.

తక్కువ ప్రీమియములు అధిక లాభములు

ఆంధ్ర ఇన్సూరెన్స్ కంపెనీ, లిమిటెడ్

హెడ్ ఆఫీసు. మచిలీపట్టణము—భారత దేశమునందు అంతటను ఆఫీసులు కలవు

అతి తక్కువ వ్యయములు కలిగి (12% మాత్రమే) అతి సమర్థతగల నిర్వాహణానుభవమున్న ఫీమా కంపెనీ

అమలులోనున్న వ్యాపారము రు. 2,50,00,000
ఆస్తులు రు. 55,00,000

విద్య, వివాహము మొదలగు మా ప్రత్యేక స్కీములను గురించి వివరములు వ్రాయుడు.

ఆస్థానైశ్వర్యము, ఇన్స్పెక్టర్లకు ఉద్యోగ అవకాశములు గలవు. వివరములకు రాయండి.

బ్రాంచి మేనేజరు, ఆంధ్ర యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్., తంబుచెట్టి వీధి, మదరాసు.

చెల్లమ్ నిజమయిన హూసలు ఛాతిరత్నాలలో క్రొత్తదనము

★ శుద్ధవెండి సయాం కెంపులు ★

నేర్పుగల పనివారిచే పూసలుగా చేయబడి, సైజులలో పాలిష్ చేయబడినవి. మా స్వంతపరిశీలన, పర్యవేక్షణముక్రింద మా వర్కుషాపులో తయారుచేయబడినవి.

పరిశుద్ధతకు నాణ్యతనమునకు గ్యారంటీ ఇవ్వబడును. ఆర్డరుమీద గొలుసులుగాను, నెక్‌లేసులుగాను చేసి ఇవ్వబడును. నాణ్యతనంకోరువారికి దే తరుణము.

ఒకసారి వాడి చూడుడు.

ఒక్కొక్క పూస ఖరీదు

చెర్డసైజు రు. 0-12-0 మధ్యసైజు రు. 0-8-0 చిన్నసైజు రు. 0-4-0

షరా:—మేము అన్నివిధములయిన వజ్రములు బంగారునగలు చేసి యివ్వగలము.

కే. పి. చెల్లం చెట్టియార్ సన్స్,

డైమండ్ - జూయలర్సు,

హెడ్డాఫీసు:—49. చిన్నచెట్టి స్ట్రీట్. బ్రాంచి ఆఫీసు: 371. బిగ్‌బజారు వీధి.

Tel. : Chellam. తిరుచినాపల్లి.

కావలెను

ఒక లంకాషైర్ లేక కార్నిష్ బాయిలర్ 20' × 6' సైజు, 100 మొదలు 125 పౌనులు ప్రెజరు- మంచి స్థితిలో నున్నది కావలెను. వివరములకు:—కృష్ణా మిల్సు, ఆకోని.

లేతు అమ్మకము

కొద్దిగా మాత్రమే వాడినది. క్రొత్త దిగా వున్నది. 10 ఆలు పొడవు 8 అంలు వెంటకు. 12 అం॥ బెడ్, ఇంగ్లీష్ సెల్ఫు అట్టింగు, స్కూల్ కటింగ్ సాలిడ్, గేర్సు, కోన్ కౌంటరు, పేస్ట్లేట్, డాగ్ చక్, సెంటర్ చక్ గాప్ బెడ్ వగైరాలతో పూర్తిగా అమ్మబడును. వివరములకు: కృష్ణా మిల్సు, ఆకోని.

కావలెను

వాత్తేరులో ఒక యూరోపియన్ కమర్షియల్ భరముకు షోరూం అని ట్రెంటు కావలెను. యింగ్లీషు చదువుట వ్రాయుట నేర్చియుండవలెను. అర్హత గల వారికి మంచి పురోభివృద్ధికి అవకాశములు కలవు. జీతమున్న హెచ్చుధరల అలవెన్సున్ను యివ్వబడును. వివరములకు స్పెన్సర్ అండ్ కో లిమిటెడ్, వాత్తేరు.

ఆర్టిస్టులు కావలెను. చిత్రములను చిత్రించుటలోను, కలర్ & కంపోజిషనులోను మంచి ప్రావీణ్యముగల యింకా పదిమంది ఆర్టిస్టులను మా ఆఫీసులో తీసికొనుటకు నిశ్చయించితిమి. 5 గురు యిండియన్ స్టయిలుకు 5 గురు వెస్టరన్ స్టయిలుకు కావలెను. ఒరిజినల్సు, రిప్రొడక్షన్సు కలసిన స్పెసిమన్లతో, వయస్సు, యోగ్యతలు మొదలైనవి తెలియపరచుచు దిగువ అడ్రసుకు వ్రాసికొనుడు. పనితనమునుబట్టి జీతం యివ్వబడును. స్పెసిమన్సు తిరిగి వాపసు చేయబడును. Studio Ratan Batra, Ilaco House, Fort, Bombay.

ప్రకటన

బిందుమూలమున తెలియపరచునది యేమనగా మావద్దను జవ్వాది కృష్ణమూర్తి సుమారుగా యింటూయండినాడు ది 26-5-44 తేదీ నుంచి మా కొట్లోనుంచి అతనిని తీసివేసినాము. గనుక అతనితో జరుపు లావాదేవీలకు, మాకు యేవిధమయిన సంబంధములేదు. మా పేరుతో అతను ఏవిధమైన బాకీలు వసూలుచేసినను ఖరీదు అమ్మకము చేసినను, మా కెట్టిబాధ్యత లేదు.

శ్రీ రామకృష్ణా క్లాత్ మర్చంట్సు,
బెజవాడ, 5-6-44.

నోటీసు

కోర్టాఫ్ వార్డ్సు మేనేజిమెంటులో నున్న విశాఖపట్నంజిల్లా సాలూరు యెస్టేటుయిలాకా ఫారెస్టుగేట్లు సంతలున్న 1354 ఫసలీకి సాలూరు సమస్థానం మేనేజరువారివలన 15-6-44 తేదీని మధ్యాహ్నం 3 గంటలకు మక్కువ మకాములోనున్ను 19-6-44 తేదిని మధ్యాహ్నము 3 గంటలకు సాలూరులోను వేలం వేయబడును గాన కావలసినవారు వచ్చి పాడవచ్చును. వివరములకు యస్టేటు మేనేజరు సాలూరు అని వ్రాయవచ్చును.

సాలూరు యెస్టేటు, సాలూరు 6-6-44 — యం. ఏ. రహీమ్, మేనేజరు.

టెండరు

దేవస్థానం సత్రములు, యితర బిల్డింగులు, మంచినీటి - పంటచెరువులు మరమ్మతులనిమిత్తం సీల్డు టెండర్లు 30-6-44 తేదీలోగా కావలెను. మరమ్మతులు స్వభావములున్ను, టెండర్లమరిచిన నిబంధనలున్ను, ప్లాన్లు, యెస్టిమేట్లను గుర్తించిన రూపాయలు వికరములున్ను, దేవస్థానం ఆఫీసులో పనివుదినములలో తప్ప ఉదయం 11 గంటలు మొదలు సాయంత్రం 5 గంటల లోపుగా తెలుసుకొనవచ్చును.

బెజవాడ ఆలయ ధర్మకర్తల తీర్మానమునుబట్టి, తేది 3-6-44 — లంక లక్ష్మణస్వామి, ఓ. యు. మేనేజరు, శ్రీ దే. దేవస్థానం.

మంచి లాభసాటి వ్యాపారము

తెల్ల సీమసున్నంకడ్డీలు,
ఇండియన్ క్యాండిల్సు,
ఇండియన్ టూత్‌పేస్టు లేదా,
ఇండియన్ బిస్కత్తులు,
ఆర్టు సిల్కు అగరవత్తులు,
½ lb ప్యాకెట్టులో మెత్తని పౌడరుగల అగరవత్తులు.

వివరములకు:—
SIQUERA & SON,
121, Fort St., Fort Bombay.

గంటల పంచాంగం

తారణ సం॥ జ్యేష్ఠ బ॥ తృతీయ
1944 సం॥ జూన్ 9 శుక్రవారం
సూ॥ తృ రా 9 41 పూసా ప 1-20 వర్జ్యం రా 9-0 మొ 10-32 కు.
బ॥ చవితి జూన్ 10 శనివారం
శ॥ ఉ సా 7-38 ఉ సా ప 12-17 వర్జ్యం సా 4-4 మొ 5-35 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ జ్యేష్ఠ బ॥ తృతీయ
శుక్రవారము

స్త్రీల సమస్యలు

ఆంగ్లవిద్యాపారంగతులగు భారతీయులు కొందరు పాశ్చాత్య విజ్ఞానవ్యామోహితులై భారతీయ సాంఘికాచారములు అజ్ఞానజనితము లనియు, అనాగరకములనియు గూడ ఇటీవలి వరకును భావించుచుండిరి. వారు తరుచుగ దిగనాడుచుండెడి విషయములలో, భారతస్త్రీలస్థితి ముఖ్యమైనది. కాని ఆ రోజులుత్వరితముగ అదృశ్యమై పోవుచున్నవి. అనిబిసెంటు, తిలక్, గాంధిజీవంటి నాయకోత్తములు గావించిన ప్రబోధములవలన, భారతీయులీ వ్యామోహమునుండి విడివడి, నిజమగు భారతజాతీయ విజ్ఞాన సంస్కృతులందు అంతగ సిగ్గుపడవలసిన దేదియు లేదనియు, మీదుమిక్కిలి యెంతయు గర్వింపదగిన విశేషాంశము లెన్నియో గలవనియు దెలిసికొనిరి. అటులనే, పాశ్చాత్య దేశములయందు దీర్ఘపర్యటన మొనర్చివచ్చిన భారతమహిళా ప్రముఖులనేకులు, పాశ్చాత్య దేశములయందలి స్త్రీలస్థితి ఇతరులు తలంచునంత ఆకర్షకము గాదనియు, దానికంటె, భారతస్త్రీల స్థితి యే యెన్నియో రెట్లు మేలుగ నున్న దనియు ప్రకటించియుండిరి.

అంతమాత్రమున, భారతస్త్రీలస్థితియందు సంస్కరింపవలసినది గాని, అభివృద్ధిపరుపవలసినది గాని యేదియు లేదని యెవరును చెప్పరు. మొన్న కురిచేడుయందు సమావేశమైన ఆర్యవైశ్య మహిళాసభయందు ఆ హ్వాన సంఘాధ్యక్షురాలగు శ్రీమతి కోటా సీతాదేవిగారును, అధ్యక్షురాలగు శ్రీమతి చుండూరి రత్నమ్మగారును సూచించినటుల, విద్యా విషయములందు భారత మహిళాలోకము వెనుకబడియున్నది. అసలు కుటుంబపోషణకు ఆర్జనాభారమునం దధికభాగము వహింపవలసియున్న పురుషులయందే విద్య అత్యల్పముగ నున్నపుడు స్త్రీలు ఇంకను వెనుకబడియుండుటయం దాశ్చర్యము లేదు. కాని ప్రజలలో నిపుడు వ్యాపించున్న ప్రబోధములవలన, స్త్రీలలో విద్య ఇదివరకుంటె త్వరితముగ వ్యాప్తి చెందు చుండుట గమనింపదగియున్నది. శిశుపోషణమును బిడ్డల సంరక్షణాశిక్షణాలను చాలవరకు తల్లులైననే ఆధారపడియుండునను విషయమును తలిదండ్రులు గుర్తించిన కొలదియు, స్త్రీవిద్య ఇతోధికముగ సభివృద్ధి చెందుననుటకు సందియము లేదు.

హిందూ సంఘమున స్త్రీల హక్కుల నధిక మొనర్పవలెనను ఉద్యమము గూడ, భారతజాతీయ ప్రబోధముతోడనే ప్రారంభమైనది. ఈ విషయమును గురించి ఇపు డొక ప్రత్యేకసంఘము విచారణ సాగించుచున్నది. వీనిలో స్త్రీల కుండవలసిన వారసత్వపు హక్కులును, వివాహమిచ్చేదాధికారమును, ముఖ్యమైనది. ఈసందర్భమున కొందరు హిందూ ధర్మశాస్త్ర నిర్వచనముల నిందించుటయు, పురుష రచితము లగుటచే నవి పక్షపాత భూయిష్టముగ నున్న వని ఆరోపించుచుండుటయు విచిత్రము. హిందూధర్మశాస్త్రము లందు, ఈ విషయములలో "అవున"ను వారి కెన్ని ప్రమాణములున్నవో "కాద"ను వారికి గూడ నన్ని ప్రమాణములున్నవి. ఆ శాస్త్రము లానాటి సాంఘిక పరిస్థితులందు, శిష్టజనామోదము బడసి ఆచరణయందున్న ఆచారములను క్రోడీకరించినవే గాని, శాస్త్రకర్తలు వానిని తాముగ శాసించినవి గావు. ఆ యా కాలములయందు ప్రపంచమం దితర దేశములయందలి సాంఘికాచారముల పరిశీలించిన యెడల, స్త్రీలు పురుషులకును వారి వారి ప్రకృతి ధర్మముల కనుగుణముగ, భిన్నమగు హక్కులును విధులును ఏర్పడియున్నటుల స్పష్టమగును. అందుచే నీ విచక్షణలు ఒకరి పక్షపాతభావముచే నేర్పరుపబడినవని తలంచుటకంటె, దేశ కాలపాత్రతలనుబట్టి నిర్ణయమైనవను భావమే సమంజసముగ గనుపించును. ఆ విధముగ జూచినను, హిందు విజ్ఞానమును సంస్కృతియు, స్త్రీలకు, సంఘమున సకలజనులు పూజింపదగిన అత్యుత్తోన్నత మగు స్థానము నొసగియున్నవి. అటుపిమ్మటనే, పురుషుని కొసగబడిన స్థానము మాతృదేవత తరువాత నే పితృదేవులు! అట్టిచో, హిందూ ధర్మము, రక్షణనుకోల్పోయి కాలగతిచే త్రుప్పుపట్టి, అసంఖ్యాకము సంఘర్షణలచే శిథిలమై గుర్తించుటకుగూడ వీలులేకున్న నేటిస్థితినే ప్రమాణముగ గొని ఆర్యరుషిపుంగవులకు దుస్సంకల్పముల నాపాదించుటకంటె అన్యాయముండదు.

ఇటులనే శాస్త్రసిద్ధములను వేర సాంఘికాచారములను మార్చనక్కరలేదని వాదించుట గూడ తప్పు. అన్నిటివలెనే ఇవి గూడ మార్పును కోరుచుండును. మార్పుకూడ దనుట ప్రకృతి ధర్మమునకు విరుద్ధము. హిందూ అవిభక్తకుటుంబ సంస్థ క్రమముగ శిథిలమై పోవుటతో పురుషులకు వలెనే స్త్రీలకు గూడ అస్తిహక్కులు అధికముగ నవసరమగుచున్నవి. స్త్రీలకు ఆస్తిహక్కులు, హిందూధర్మశాస్త్రములు కొన్ని ఇదివర కంగీకరించినవే గాని కొత్తవిగాదు. ఇటులనే, వివాహ విచ్ఛేదమునకు గూడ, కొన్ని సందర్భములలో అనుమతి యున్నటుల నిదర్శనములు లేకపోలేదు. కాని ఇట్టి "విడాకుల" పద్ధతి కొందరు స్త్రీలకు అనుకూలము గావచ్చును. కాని మొత్తముమీద నీ హక్కును విరివిగ ప్రోత్సహించుట, స్త్రీలకే ఎక్కువ ప్రమాదకరమై వారిస్థితి మరింత కష్టభూయిష్ట మగునన కాశము లేకపోలేదు. పాశ్చాత్య దేశములలో గూడ నీ 'హక్కు' యొక్క ఫలితములు స్త్రీల కంత అనుకూలముగ నున్నటుల గనుపింపదు. అందుచే విధిలేని సందర్భములలో దప్ప, విడాకుల హక్కును ప్రోత్సహించుట కంటె, పురుషులలో బహుభార్యాత్వమును నిషేధించుచు శాసింపవలె నని నీతాదేవిగారు గావించిన సూచనను, సాంఘికజీవితమును సౌఖ్యతరముగ లొనర్ప నభిలషించు ప్రతి స్త్రీయును, పురుషుడును ఆలోచింపదగియున్నది.

సార్వభౌముని జన్మదిన బిరుదములు

న్యూఢిల్లీ, జూను 8:

ఈ క్రిందివారికి సార్వభౌముని జన్మదిన బిరుదము లొసగబడినవి:—

సి. ఐ. ఇ:—సి యస్. వి. విలియంసు మదరాసు ప్రభుత్వ కార్యదర్శి హెచ్. ఏ. కిడ్ (యస్. ఐ. రైల్వే) ఇ. హెచ్. చేవు (జీస్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి) ఖాన్ బా॥ మహ్మద్ అజిమ్ తుల్లా ఖాన్ సాహెబు రిటైర్డు జిల్లా కలెక్టరు.

ఓ. బి. ఇ:—ఇ. డబ్ల్యు బూషర్, డబ్ల్యు యస్ ఏ. హామిల్టన్ మదరాసు పోలీసు జిల్లా సూపర్నెంటు, హెచ్. యం. స్కాల్ (గవర్నమెంటు సొలిసిటరు)

యం. బి. ఇ:—లేడీ హుండ్ శ్రీ రాజా రాజేశ్వరమ్మ తెలప్రోలు జమీందారిణి కృష్ణా జిల్లా - మిసిస్ వార్డు శ్రీ ఏ. వి (ప్రొక్రో పోలీసు జిల్లా సూపర్నెంటు)

సర్. జి. జి. ఆరంస్ట్రాంగ్ డి. బి. యం. బాల సుందరం నాయుడు జీమ్సు నట్టాల్.

కైజరీహింద్ పెండిపతకం:—రెవరెండు పాట్లి, యస్. యం. స్మిత్ (గుత్తి)

కైజరీహింద్ కంచుపతకం:— మిసిస్, పి. యస్. రామస్వామి (విశాఖపట్నం జిల్లాజడ్జి) శ్రీ పి. యస్. రామస్వామిపతి. పి. ఆదినారాయణమూర్తి (మెడికల్ ఆఫీసరు కాళహస్తి.)

మహామహోపాధ్యాయ:— పండిత వ్యాకరణ విద్వాన్ యస్. సేతుమాధవాచార్య. తిరుపతి వైదిక కాలేజి ప్రిన్సిపాలు.

దివానుబహదూరు:— రా॥ బ॥ యస్. జి. గ్రబ్, రాష్ట్రీయ రేవనింగు కంట్రోలరు రా॥బ॥ కె కోమన్ నాయరు (సూపర్నెంటు ప్రభుత్వ క్షేత్ర చికిత్సాలయం.)

ఖానుబహదూరు:— డా॥ మహ్మద్ అబ్దుల్ హక్ (మదరాసు మహ్మదీయ కాలేజీ ప్రిన్సిపాలు) ఖా॥ సా॥ సయ్యద్ నసురుద్దీన్ సాహెబు జిల్లాపోలీసు సూపర్నెంటు మదరాసు యస్. బి. తాండూర్వాలా (వైల్వే కంట్రాక్టరు)

రావు బహదూరు యస్. జోసఫ్ రెడ్డి (డిప్యూటి కలెక్టరు) యం. గోపాలస్వామి (సర్జరీ ప్రొఫెసరు స్టాన్లీ మెడికలు కాలేజీ) బి బి. సర్వరాయుడు (తూర్పు గోదావరి జిల్లాబోర్డు అధ్యక్షుడు) పి. వెంకటరామయ్య కోయంబత్తూరు వ్యవసాయ కాలేజి ప్రిన్సిపాలు రా॥ సా॥ ఆల్వర్టు జేసుదాసు సేమనల్ వార్ ఫ్రంటు ఆర్గనైజర్ రా॥ సా॥ ఏ. డి. తాండవరాయ మొదల్యారు ధూస్వామి కంట్రాక్టరు హూస్పేట రా॥ సా॥ పి. యం. శ్రీనివాసఅయ్యంగారు రిటైర్డు జిల్లాజడ్జి పి: వెంకటరమణరాజు సూపరింటెండింగు ఇంజనీరు పి. డబ్ల్యు. డి. యస్. యం. అద్యంతయ్య పరిశ్రమలు వాణిజ్యశాఖ జాయింటు డైరెక్టరు.

రావుసాహెబు:—ఏ. అప్పు (డిప్యూటి కలెక్టరు) యస్. విజయరంగంచాయదు పోలీసు జిల్లా సూపర్నెంటు, జి. సోమిరెడ్డి జాతీయ యుద్ధరంగం అనంతపురం జిల్లా అర్గనైజరు. టి. అర్. కోదండరామ మొదల్యారు అడ్వకేటు మదరాసు - బి ఆర్. రాజరత్నం జిల్లా పోలీసు సూపర్నెంటు-సి. బాలగురునాథంపిళ్ళ ఏరియా రేషనింగు ఆఫీసరు మదరాసు-కే. యస్. రంగనాథం (కింగ్ ఇన్స్టిట్యూటు) యం. వెంకటస్వామి హూస్పేట పురపాలక సంఘాధ్యక్షుడు ఏ. వెంకటరమణన్ (పి. డబ్ల్యు. డి.) బి. సత్యనారాయణపంతులు (పి డబ్ల్యు డి.) కె. యం. శివసుబ్రహ్మణ్యం (మదరాసు మెడికలు కాలేజీ) పి. వి. కృష్ణ అయ్యరు సహకారసంఘముల డిప్యూటి రిజిస్ట్రారు యస్. వి. జేమ్సు (మదరాసు డిప్యూటి కలెక్టరు) టి. ఏ. వి. నాథన్ (మదరాసు వార్ రిపోర్టు) సంపాదకుడు బి. సి. దాస్ మహాశయా జిల్లా రిజిస్ట్రారు మదరాసు సి. వి. రాజారావు (అకౌంటెంటు ఇండియా రిజర్వు బ్యాంకి మదరాసు) టి. యస్. పళనియప్ప పిళ్ళ పొగాకు వర్తకుడు సంటూరు ఇ. బాలసుబ్రహ్మణ్య అయ్యరు స్టేషను సూపర్నెంటు యం. యస్. యం. రైల్వే.

కార్మికాభ్యుదయం

కరాచి, జూను 7:

ఫిలిప్పీన్సులో జరిగిన అంతర్జాతీయ కార్మిక సమావేశం నుంచి తిరిగివచ్చిన జమ్నదాస్ మెహతాగారిట్లా చెబుతున్నారు. ఆ సమావేశానికి వెళ్లిన భారత ప్రతినిధులంతా గూడా ఆసియా రాజ్యాల సమావేశ ప్రాధాన్యాన్ని చెప్పారు. ఆసియావాసుల అభిప్రాయం తెలుసుకోవడ ఏ పెద్ద ప్రపంచ సమస్య సక్రమంగా పరిష్కారంకాదు. అందువల్ల భారత ప్రభుత్వవారీ సమావేశానికి దోహదాన్ని వ్యాపిమ్పచ్చాయి రాజ్యాలసభ త్వరలోనే జరుగుతుంది. ఆయా ప్రాంతాల యజమానులు, కార్మికులు, ప్రభుత్వంవారు కలసి సంప్రదించి, కృషిచెయ్యవలసిన అవసరాన్ని ముఖ్యంగా ఆ సమావేశంవారు తీర్మానించారు.

కవికి ఉండవలసిన ఉత్తమ గుణాలు

అ॥ వై॥ కవిసంఘిత పరిషత్తులో అధ్యక్షుణి కృష్ణకుమారిగారి నిర్వచనం

కురిచేడు, జూను 6:

"సహజ కోమల గతిసౌష్ఠవం కలిగిన తెలుగుసరస్వతి ఏ కవివరేణ్యుని లేఖినీ మంజులకింకిణీ కలరవళిచే ప్రోత్సాహితగ్రంథ లలితసుందర గతిభంగిమాలతో అబ్బురుల తరబడి విశ్వమంతా నీరాజన మిచ్చేటట్లు నృత్యవిహారం సల్పిందో, ఆ కవికులజగద్గురువైన తిక్కనాథుని హస్తస్పర్శ లచే అనుక్షణము పులకితమైన పుణ్యసీమ మీ సింహపురీసీమ. ఆ భవ్యపావనుని పాదపరాగంచేత ప్రతిరజము పావనమైన పవిత్రభూమి మీ చిత్రమపురీమండలభూమి. ఆ అమరకవి కీర్తిగాథాకథనంలో తనివోక నాటికి నేటికి మరుసులు గ్రక్కుతూ సుస్వరతిరిగే తరంగ మధుర్మరనినాదాలతో గానంచేస్తూ శీతల శీకరపవనాలతో ప్రచారంసాగించే పావన పినాకినీనదీతీరయములచే ప్రత్యణువు బలమును పుంజుకొని సారవంతమైన భూతలము మీ నెల్లూరి మండలపదతలము,

ఆ కవితిక్కన నాకు పరమగురువు

మీ నెల్లూరిమండలంనుండి వచ్చిన మీ యాహ్వానం నాకు నా పరమగురుని ఆదేశము. అందుచేత మీ యీ పసుపు తప్పనిసరిగా శిరోవాహ్యమైంది.

కవీ, పండితుడూ

ఇది కవిపండితపరిషత్తు తద్ద్వారా సకల కళాపరిషత్తుకూడాను. కవిపండితులకు బాంధవ్యం సుదూరమని లోకప్రతీతి ఈ సందర్భంలో కవికీ పండితుడికీ పచ్చగడ్డి వేస్తే భస్మంఅంటుందని అనడానికి కూడా లోకం వెరవదు కాని నిజం పరిశీలిస్తే, వీరిరువురికి ఆత్మసాక్షాత్కారసాధన మార్గంలో ధ్యాన ధారణలవలె మిక్కిలి సూక్ష్మమైన దశాంతరభేదమే తప్ప, అంతర్యంలో భిన్నత లేదు.

పండితు డైనవాడు కవి కాలేడనీ, కవి ఐనవాడు పండితుడు కానక్కఅలేడనీ చెప్పే వింతవాదనలో నాకర్థం కనబడ్డం లేదు. పదప్రయోగవిధానవేత్తయైన కవి పండితుడు అనిపించుకోకుండా ఎలాఉండగలడు? సకలజ్ఞుడైన పండితుడు కవికాలేకపోతే, ఆ సర్వజ్ఞులక్షణానికి ఒక అంశలోపం వాటిల్లినట్లేగదా.

కవికులగురు వైన కాళిదాసమహాకవియని పాండిత్యానికి ఏమిలోపం కలిగింది? పండిత బిరుదాంకితుడైన జగన్నాథరాయలు ఎంతటి సుమనోజ్ఞుడైన కవి కాదు?

ఈ కాలంలో ప్రతిభాశాలులైన కవిశ్రేష్ఠులు లేరని నేను చెప్ప సాహసించలేను. కాని సామాన్యంగా 'కష్టం కష్టం' అంటూ నేర్చవలసినది నేర్వక, తెలియవలసిందీ తెలియక, కేవలం కవిపదవాచ్యుడు కావడానికిమాత్రమే తహతహలాడుతూ కనబడుతూ ఉన్నది. స్తోమత మాత్రం శూన్యంగా ఉంటూన్నది. కష్టము కష్టమని సాధింపక విడువడంలో అంద మేమున్నది? శ్లేషాన్ని సాధించి సొంతంగా చేసుకోవడంలోనే కజా సంతోషమున్నది.

కవి అనగా ఎట్టివాడో, కవిత్వంఅంటే ఏమిటో తెలిసికోవాలి. కవిత్వానికి కావలసిన ఛందోలంకారాలు, శైలీరీతులు, శయ్యాపాకాలు మొదలైన బాహ్యకంటె ముఖ్యంగా కవిత్వానికి ప్రాణం అనదగిన రసము, భావము, వస్తువు అనేవి ముఖ్యంగా తెలియవలసిన విషయాలు కవితాకన్య వింతవింత సొగసులతో ఎంతమేర విహరించినా, ఈ హద్దులు దాటిపోలేదు. రసభావాలలో పరాకాష్ఠ పొందిన కవిత్వంలో ఛందోలంకారాలు, శబ్దసంస్కారాలు మొదలైనవన్నీ తమంతట తామే ఆశ్రయం కల్పించుకొని ఉంటాయి

ఏమీ తెలియక అహమికతో కావ్యాలు వ్రాసే కొందరికవిత్వం చూస్తే, జాలీ దుఃఖమూ నవ్వూకూడా వేస్తాయి. భావప్రకాశనం లేక "అంతర్గుడనుడాయతే బహిర్వస్తుం నశ్యతే"గా అయి, కృతికర్తనూ మనలనూ కూడా బాధపెట్టాయి కొన్నిరచనలు. ఈ కవిత్వపాకరసాస్వాదనంతో ముందు కవికంటె మనమే జీవితి సలపకుండా ఉక్కిరిబిక్కిరియై చావవలసి వస్తుంది. అలాంటివారికి రసభావములు తెలివిడి ఉంటే, అపుడు కవిగారి కంఠకవాటం విచ్ఛిత్తమై, లోపలి హృదయసరోవరంలోని మంజులభావాలనే మలయపవనాలు మనదాకా వీచి కాస్త ఊపిరి పీల్చుకొని తెప్పిరిలి తేరుకోడానికి వీలౌతుంది.

విప్లవయుగం

ఇది విప్లవయుగం: విశేషించి పరిణామయుగం అనకూడా అనవచ్చు. సంఘంలో ఇతరవిషయాలలోలాగే కవిత్వవిషయంలో కూడా ఇంకా స్థిరాభిప్రాయాలు కనబడ్డం లేదు. కొందరు కవులు తాము మహామేధావంతుల మనుకొని ప్రాతకవులనూ, ప్రాగ్బాల్యాలనూ ఆక్షేపించడంలో ఏమాత్రం వెనుకాడ్డంలేదు. కవిత్వం ఛందస్సు ధోరణులో నడిచి భద్రకాదిబంధాలవలన కంఠం తెగ్గొట్టించుకోవడం నాకు ఇష్టం లేదు. కాని ప్రాతను రోతపడి క్రొత్తపేరితో ఇంకో గుడిబండను ఆ మహాలక్ష్మి కంఠానికి తగిలిస్తే, ఆ సుకుమారి ఏమైపోతుందో ఊహించుకోండి.

ఒక్కటే నా ప్రార్థన

విషయం ఏదైనా కానీ, వస్తువు తుమ్మిన్నూలే కానీ, తమ్ముపువ్వే కానీ అసలు కవిత్వాన్ని కవిత్వంగా ప్రదర్శియ్యండి. కవితాసౌకుమార్యం నిల్పడం మీచేత కాకపోతే, కావ్యశిల్పం మీచేతికి పట్టుపడకపోతే, దాన్ని ఏదోశాస్త్రమనండి. మనదో అనండి. అంతేకాని, దానికి కవిత్వంపేరు పెట్టకండి. ఇంతమాత్రాన ఎవరినీ కవిత్వం వ్రాయడానికి పూనుకోద్దనే మతం నాదని మీరు నన్ను అపార్థంచేసుకొని ఆగ్రహించుకోకుండాఉంటే నా ఉద్దేశం గ్రహించినట్లే. ఇపుడు ఘోమ్యాకోలాహలమన్న ప్రబలమైన అశాంతి ప్రబలిపోయింది. జాతకర్తృత్వ ఇపుడు ఘోగ్రహణికి గ్రహశాంతి చేయించవలసి ఉంటుంది. అనేకవిధాల ఉన్నతి లేస్తి మతి పెడి భారతిమాత పులుసువలె ఆక్రోశిస్తూ ఉన్నది. ఆ బాధనంతా ఎలాగు విని ఆమెకు ఘన్నిన సిలుకు తీర్చడానికి కూడా ఇంతటి చియులూ, శంకరములూ ఏవ కావ్యపరిచయలు పుట్టించడానికి లోకంలోని సమస్తసత్యమూ కవిత్వముకోసమే నే నన్నాడు.

కురిచేడులో ఆర్యసభలు

గాంధిజీ సందేశం

(మా ప్రత్యేక విలేఖరి)

(మకాం) కురిచేడు, జూను 7:

ఆంధ్రరాష్ట్రము మారు మూలలనుండి దూరప్రాంతములు హైదరాబాదు రాష్ట్రమునుండి గూడా వందలాది ఆర్యవైశ్య ప్రతినిధులు కురిచేడు గ్రామమునకు 10 వ ఆర్యవైశ్య యువజన మహాసభకు ప్రయాణశ్రమ ప్రయాసల కోర్చి మంగళవారము నాటికే వచ్చారు. ఈ సభలతో పాటు 14 వ ఆర్యవైశ్య మహిళా సభ, నెల్లూరు జిల్లా ఆర్యవైశ్య మహాసభలుకూడా యేర్పాటు చేయబడినవి. మహిళాసభలకు చాలమంది మహిళలు, పిల్లల తల్లులు అత్యుత్సాహముతో వచ్చారు.

కురిచేడు నెల్లూరు జిల్లాలోనిది కర్నూలు గుంటూరు సరిహద్దున నున్న కుగ్రామము అయితే భాగ్యవంతులైన ఆర్యవైశ్య కులజుల కాటపట్టు. ఆ కారణముచేతనే ఈ సభలు యేర్పాటు చేయబడినవి. యీ ఊరి కున్న సౌఖ్యములా రైలు స్టేషను నొక్కటే యిటువంటి కుగ్రామమునకు కూడ ఆర్యవైశ్య మహాసభలనగానే వందలకొలది ప్రతినిధులు పిన్నలు పెద్దలు అబలలు రోహిణి కార్తి యెండల కోర్చి వచ్చారంటే అది వాళ్ళి సంఘమందున్న ఉత్సాహానికి, ఐక్యతకు ప్రబల నిదర్శనాలు. సభలు జరుగేందుకు పెద్ద పందిరి వేసారు కనీసము 5 వేల మంది విశాలంగా కూర్చోవచ్చు, పండిట్లు మామూలుగా వేసేతాటాకులతోగాక చాప్పతోను అడవి ఆకులతోను కప్పిరి. వంటలకు, భోజనాలకు వేరే యింటిపందిరి వేశారు. ప్రతినిధులకు బసలకు పందిరుల మానుకొని ఉన్న పెద్ద పత్తిమిల్లులో యేర్పాటు చేసారు. ప్రతినిధుల సౌకర్యములన్నీ కొరతలేకుండా ఉండేందుకు ఆహ్వాన సంఘమువారు శ్రద్ధవహించారు.

ఉపన్యాసములు అందరికీ బాగా వినబడేందుకు దూరశ్రవణ యంత్రము లమర్చబడ్డాయి. నెల్లూరినుండి ప్రతినిధుల భోజనములకు 50 బస్తాల బియ్యము ప్రభుత్వము వారు ఆహ్వానసంఘమువారి కోరికపైన యిచ్చారు. సభావేదికచుట్టూ త్రివర్ణ జాతీయపతాకములు తోరణాలుగా కట్టి రంగు రంగుల కద్దరు దుప్పటులు పరిచి శోభాయమానంగా అలంకరించారు.

మంగళవారం సాయంత్రము వైశ్య పతాకమును పదియెడ్లు జతలచే బండిమీద ప్రభగాకట్టి ఊరేగించారు. పతాకముపైన వైశ్యకుల దేవతయైన కన్యకాపరమేశ్వరి యొక్క చిత్రము చిత్రించబడియున్నది సభలకొచ్చిన ప్రముఖులు: పి. యస్. భాస్యంచెట్టి (మద్రాసు) కొల్లా కాశీ విశ్వనాథం, అన్నవరపు సుబ్బారావు గుప్త, పైడా సుబ్బరామయ్యచెట్టి, చుండూరి రత్నమ్మగారు, యలమరి సుబ్బరత్నమ్మగారు, నాళం కృష్ణారావుగారు, బొడ్డు బాపిరాజు యమ్ వి. పాపన్నగుప్త కొల్లా తాయారమ్మ డా॥ రాచపూడి సుబ్బారావుగుప్త, కోట వెంకటరంగం చెట్టి పరుచూరి సుబ్రహ్మణ్యంచెట్టి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ కోటా సీతాదేవి.

గాంధిగారి సందేశము

మహాత్మాగాంధిగారి వద్ద నుండి కురుచేడు అఖిలభారత ఆర్యవైశ్య యువజన మహాసభ నిర్విఘ్నముగ జరుగవలసినట్లు సందేశము వచ్చినది.

లేదు. కాని ప్రాతను రోతపడి క్రొత్త పేరితో ఇంకో గుడిబండను ఆ మహాలక్ష్మి కంఠానికి తగిలిస్తే, ఆ సుకుమారి ఏమైపోతుందో ఊహించుకోండి.

ఒక్కటే నా ప్రార్థన

విషయం ఏదైనా కానీ, వస్తువు తుమ్మిన్నూలే కానీ, తమ్ముపువ్వే కానీ అసలు కవిత్వాన్ని కవిత్వంగా ప్రదర్శియ్యండి. కవితాసౌకుమార్యం నిల్పడం మీచేత కాకపోతే, కావ్యశిల్పం మీచేతికి పట్టుపడకపోతే, దాన్ని ఏదోశాస్త్రమనండి. మనదో అనండి. అంతేకాని, దానికి కవిత్వంపేరు పెట్టకండి. ఇంతమాత్రాన ఎవరినీ కవిత్వం వ్రాయడానికి పూనుకోద్దనే మతం నాదని మీరు నన్ను అపార్థంచేసుకొని ఆగ్రహించుకోకుండాఉంటే నా ఉద్దేశం గ్రహించినట్లే. ఇపుడు ఘోమ్యాకోలాహలమన్న ప్రబలమైన అశాంతి ప్రబలిపోయింది. జాతకర్తృత్వ ఇపుడు ఘోగ్రహణికి గ్రహశాంతి చేయించవలసి ఉంటుంది. అనేకవిధాల ఉన్నతి లేస్తి మతి పెడి భారతిమాత పులుసువలె ఆక్రోశిస్తూ ఉన్నది. ఆ బాధనంతా ఎలాగు విని ఆమెకు ఘన్నిన సిలుకు తీర్చడానికి కూడా ఇంతటి చియులూ, శంకరములూ ఏవ కావ్యపరిచయలు పుట్టించడానికి లోకంలోని సమస్తసత్యమూ కవిత్వముకోసమే నే నన్నాడు.

రెండవ రంగం

1-వ పేజీ తరువాయి

ఒక్నేవద్ద

లండన్, జూన్ 7:

ఓక్నేవద్దకి పశ్చిమపుపైపూ పడమటి దిక్కున మిత్రరాజ్యబలాలు 20 మైళ్ళ నిడివినా, 6 మైళ్ల వెడల్పునా చొచ్చుకవచ్చి స్థావరాలను స్థాపించుకున్నవని జర్మన్ వార్తాసంస్థ ప్రకటించింది.

నార్మాండీ ఫిరంగుల తోడ్పాటుతో, ఓక్నే ప్రాంతంలో మిత్రరాజ్యబలములు కొత్తగా దిగుతున్నవి. ఫ్రెంచికోస్తాలో తీవ్ర యుద్ధాలు జరుగుతున్నవని కూడా జర్మను వార్తాసంస్థ ప్రకటిస్తున్నది.

మాంట్ గోమరి యత్నం

చెర్బర్గు ద్వీపకల్పంలోనుంచి దేరాతీసేసి, ద్వీపకల్పపు ఉత్తరపు కొనను హేగ్ అగ్రంవద్ద ఒక స్థావరాన్ని నెలకొల్పవలెనని మాంట్ గోమరి యత్నిస్తున్నాడు. సేనలను దింపే సాధనాలు అనేకం, కొన్ని యుద్ధనౌకలు ద్వీపకల్ప వాయవ్య అగ్రాన్ని సమీపించినవి.

అంతా అనుకున్నట్లే జరిగింది

విమానాలద్వారా దింపిన సేనల చర్యలన్నీ అనుకున్నట్లే జరిగిపోయినవి. ఇది వరకు, అనుకున్నంత ఆశాజనకంగా లేదని అన్నారు.

కేన్‌లో తీవ్రసంఘర్షణలు

కేన్ ప్రాంతంలో తీవ్రమైన సంఘర్షణలు జరుగుతున్నవనీ మిత్రరాజ్యబలము లక్కడ ఒక స్థావరాన్ని కలిగివున్నదనీ 100 టాంకులను రంగంలోకి పంపినదనీ జర్మనీరేడియోలో ప్రకటించారు.

దండయాత్రప్రాంతంలోకి వచ్చి దుర్గార్పు చర్య

ఆంధ్ర యిన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్., మచిలీపట్టణము.

మచిలీపట్నం, ఆంధ్ర యిన్సూరెన్సు భవనములలో 1944 మే 27-వ తేదీ శనివారము సా॥ 5-30 గం॥లకు, బోర్డు ఆఫ్ డైరెక్టర్సు చేర్మన్, శ్రీ గోటేటి లక్ష్మీనారాయణ, బి. ఏ. బి. యల్. గారి అధ్యక్షతను జరిగిన ఆంధ్ర యిన్సూరెన్సు కంపెనీ సాధారణుల 18-వ సం॥రపు జనరల్ మీటింగు ప్రొసీడింగ్సు.

చేర్మన్ గారి ఉపన్యాసము

మహాశయులారా!

1943 సం॥రపు డైరెక్టర్ల నివేదికయున్నూ, ఆడిటుకాబడిన లెక్కల స్టేటుమెంట్లున్ను మీవద్ద నున్నవి. అవి చదవబడినట్లుగా పరిగణించవలెనని నేను ప్రతిపాదించుచున్నాను.

నివేదికను గురించి మాటలాడుటకు ముందు, గౌ॥ వేమవరపు రామదాసు పంతులుగారి అకాల మరణమును గూర్చి ముచ్చటించవలసి యున్నది. వారు యీ కంపెనీ స్థాపించినది లగాయతు డైరెక్టరుగా నున్నారు. మన కంపెనీకే గాక, దేశమునకు, ముఖ్యముగా సహకారోద్యమమునకు అపారమైన సేవ యొనర్చిన శ్రీ పంతులుగారిని కోల్పోవుట మనకెల్లరకు విషాదకరమైన విషయము.

1943 లో మన కంపెనీకి వ్యాపారము బాగా జరిగియుండెను. క్రొత్త వ్యాపారము దాదాపు 54-5 లక్షలకు జరిగినది. అనగా గత సాలుకంటె రమారమి రెట్టింపుగా జరిగినది. ప్రీమియములు 2-20 లక్షలకు పెరిగినవి. జీవిత నిధులు దాదాపు 7 లక్షలకు పెరిగినవి అమలులో నున్న వ్యాపారము రమారమి 550 లక్షలు. మరణముల క్లెయిములు గత సాలుకంటె తగ్గినవి. దీనివల్ల మరణముల అంచనా అనుభవమునందు అభివృద్ధి గోచరించును. క్రొత్త వ్యాపారము హెచ్చిన కొద్దీ, ఖర్చుల దామాషా గూడ సహజంగా హెచ్చు కావలసియుండునని ప్రతి వారు తలపవచ్చును. కాని, ఖర్చులు 28% నుండి 27-5%కు తగ్గినవి. రెన్యూయల్ ఖర్చుల దామాషా 18% నుండి 12%కు తగ్గినది. 1946 అంతమునకు రెన్యూయల్ ఖర్చుల దామాషా 15%కు తగ్గవలెనని మీరు ఒక తీర్మానము మంజూరుచేసిన విషయము మీకు జ్ఞప్తియుండవచ్చును. 1943 లోనే, అనగా ఖర్చులను తగ్గించు మీ తీర్మానము అమలులో నికివచ్చిన మొదటి సంవత్సరములోనే, 1946 సం॥కు మీరు నిర్ణయించిన కనిష్ఠప్రమాణము కంటెగూడ, రెన్యూయల్ ఖర్చుల దామాషా తగ్గింపగలిగితిమి. 1943 లో నిర్వహణపు ఖర్చులుగూడ చాల తక్కువగా నున్నవని చెప్పగలను

నేడు ఫీమాదారులందరికి ఒక సమస్య ప్రధానముగా వున్నది. అది పెట్టుబడులపై వడ్డీ. ఫీమాకంపెనీ శ్రేయస్సంతయు సౌష్ఠవమును ప్రీమియములపై ఆధారపడియున్నది. మరణముల సంఖ్య, ఖర్చులు, వడ్డీరాబడి మొదలైనవాటినిబట్టి ప్రీమియములు నిర్ణయింపబడును. వడ్డీరాబడియే ముఖ్యమైన విషయము. హెచ్చుగా వడ్డీరాబడి వచ్చు రోజులు గతించినవి. తదనుగుణముగా ప్రీమియము లెట్లనుగూడ మనము పునర్విచారింపవలసిన అవసరం మీద్వడినదని తెలిసికొనవలెను. ఈరోజు సమరణమనురీతి మన యాక్చుయరీ పరిశీలించుచున్నారు. దాదాపు గత సాలు ప్రమాణముపకు వడ్డీరాబడి నిలబెట్టగలిగినప్పటికీ, యిప్పటి రోజుప్రకారము పెద్దపెద్ద మొత్తములు పెట్టుబడి పెట్టవలసివచ్చుటచే, లోగడ వడ్డీరాబడిప్రమాణమును పొందజాలము. మంచి రాబడి రాగలదనే ఉద్దేశముతో, మనము మన డబ్బును, క్రొత్త కంపెనీలలోగాని, అనుమానాస్పదమైన కంపెనీలలోగాని పెట్టుబడి పెట్టగూడదు.

మీ కింకను కాలహరణము గావింపక, మీతరఫున, కంపెనీతాలూకు ప్రతినిధులకు, హెడ్డాఫీసు, బ్రాంచీల శిబ్బందికి, ఆఫీసర్లకు వారు చేసిన అమోఘమైన సేవకు హృదయపూర్వక మయిన అభినందనములు తెలియజేయ గోరుచున్నాను.

నివేదికయున్నూ, లెక్కలున్నూ మీ యామోదము బడయుటకు కోరుచున్నాను

31-12-43 తేదీతో అంతమైన సంవత్సరమునకు డైరెక్టర్ల నివేదిక, సాలుసరి లెక్కలు, ఆయవ్యయపట్టిక, ఆడిటర్లరిపోర్టు ఆమోదింపవలెనని శ్రీ వై. వెంకటప్పయ్యగారు బి. ఏ., బి. యల్., ప్రతిపాదింపగా, శ్రీ శ. రామారావువూనాయుడుగారిచే బలపరుపబడి, యేకగ్రీవముగా అంగీకరింపబడెను.

ఇతర నామినేషనులు లేనందున ఇన్ కాన్సిడరేటెడ్ అకౌంటెంట్లు అయిన మెసర్సు బ్రహ్మయ్య అండ్ కంపెనీవారిని 1944 సం॥కు ఆడిటర్లుగా నియమించుటకు యేకగ్రీవముగా అంగీకరింపబడెను. 1944 సం॥నకు వారి పారితోషికము రు 1000/-లు నిర్ణయింపబడినది.

ముగ్గురు డైరెక్టర్ల స్థానాలకు క్రొత్తగా రెండు నామినేషనులు వచ్చినవి. ఎస్. ఆర్. వై. శివరామప్రసాద్ బహదూర్, రాజా ఆఫ్ చల్లపల్లి, భోగరాజు వెంకటరత్నంగార్లు. రిటైరగుచున్న డైరెక్టర్లు ముగ్గురు దివాన్ బహదూర్ మోతే గంగరాజు, పి. గంగయ్య, కే. వి. సుబ్బరావుగార్లు. బ్యాలెటు మూలముగా, ఎస్. ఆర్. వై. శివరామప్రసాద్ బహదూర్, కే. వి. సుబ్బారావు, పి. గంగయ్యగార్లు ఎన్నికగా మనుగా యెన్నుకొనబడినట్లు డిక్లేరు చేయబడిరి.

చేర్మన్ గారికి శ్రీ సి. శంకరశాస్త్రి బి. ఏ., బి. యల్. గారి కృతజ్ఞతాభివందనములతో సమావేశము ముగింపబడెను.

లోకప్రసిద్ధిపొందిన

పి. వి. రాజన్ & కంపెనివారి

శ్రేష్ఠమైన మదరాసు సర్వం & R. S. సుగంధ ముక్కుపొడి.

అన్నిటిలో సాటిలేనిది

పరిచయపరచుటకు ప్రార్థన:—

పి. వి. రాజన్ అండ్ కంపెని,

అరక్కోణం, (N. A. Dt)

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

ముఖ్యమైన నోటీసు

1944 గోదావరి పుష్కరము

యుద్ధపరిస్థితులవలన ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేవారు 1944 జూలై నెలలో జరుగు పై ఉత్సవసందర్భమున స్పెషల్ ట్రెయినులు యేర్పాటు చేయజాలనందుకు విచారించుచున్నారు. రైల్వేరేట్లలో తగ్గింపుగూడ చేయబడవు.

రైలుబండ్లు అన్నిటిలోను ప్రజలు క్రిక్కిరిసి ప్రయాణము చేయుచున్నారు. కాబట్టి పై ఉత్సవమునకు ప్రయాణము మానుకొనవలసినదిగా ప్రజలు కోరడమైనది.

మద్రాసు, 15-5-44

టి. స్టీఫెన్‌సన్,
చీఫ్‌కమర్షియల్ మేనేజరు.

ఈ శరీ గనోక్సైల్ అన్నిచోట్ల దొరకును

అన్నిరోగములను అద్భుతముగ తగ్గించును.

ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

జాతీయ నాయకులను విడుదలచేయాలి

'ఒక దేశంమీద మరో దేశం అధికారం చెలాయించాలంటే ప్రపంచశాంతిదుర్లభం'

అఖిలభారత ఆర్యవైశ్య యువజన మహాసభలో కొల్లా కాశీ విశ్వనాథంగారి అధ్యక్ష ప్రసంగం



అఖిలభారత ఆర్యవైశ్య యువజన మహాసభ అధ్యక్షులు, తెనాలి కాంగ్రెసు నాయకులు శ్రీ కొల్లా కాశీవిశ్వనాథంగారు.

పల్లె జీవనం, యుద్ధపరిణామాలవల్ల కలిగిన, ఆర్థిక, రాజకీయ, సాంఘిక, అరాజకంచేత బంధింపబడి, జీవనసాగర మయినది. జీవితం కురుక్షేత్రంగా మారింది. భూతల స్వర్గంగా వున్న దేశం నేడు భూతల నరకంగా వుంది. హిందూదేశ రక్షణ శాసనం పేరట, పౌరహక్కులతో సహా అణిచివేయబడింది. సంతానోత్పత్తి మనహా స్వజీవన పథంలో, జీవనమంత్రా, పద్మవ్యూహంలాగా, శాసనాలతో బంధింపబడింది.

పోనీలే, మన రక్షణకోసం, యిన్ని నిర్బంధాలు సాగిస్తూన్నా రనుకుందామంటే, రక్షించుకునే బాధ్యత అధికారం మన కివ్వనంటారు. రక్షించుకునే యోగ్యత మీ కింకా కలుగలేదు. భగవత్ ప్రసాదితమయిన రక్షణహక్కు యిప్పుడే ప్రజలకు హస్తగతం చేయటానికి వీలులేదని మన ప్రభువులు వాదిస్తారు. అలాగయితే ఆఫ్రికాఖండంలో యూరోపుఖండంలో అన్ని యుద్ధరంగాలలోను మన సైనికులు పరాక్రమంగా పోరాడి యుద్ధవిజయాన్ని పొందుతున్నారుగదా—అంటే మూడ్ భావం వహిస్తారు. అంతటితో వూరుకోక జాతీయవాదు లంతా జపాను జర్మనీవారికి సహాయపడు కుట్రపన్నుతున్నారంటారు! ఇది వినటానికి హాస్యాస్పదంగా నేవుంటుంది. ఎందుకంటారా? బ్రిటిషు సామ్రాజ్యతత్వాన్ని, హిందూదేశం బలవంతంగా పెండ్లిచేసుకొని బాధపడుతూ చాలకాలం నుండి విడాకు లిచ్చుకోటానికి ప్రయత్నం చేస్తూవుంది. అలాంటప్పుడు బ్రిటిషు సామ్రాజ్యతత్వంకన్న, నరకభూయిష్ఠమైన జపాన్, జర్మనీ, నియంతృత్వపిశాచాన్ని మన జాతీయోద్యమం వేధిస్తూన్నదంటే—బుద్ధిపూర్వకంగా మనం ఘటశ్రాద్ధం చేసుకున్నటు లుంటుంది!

దేశంలోని ప్రభువులవిశ్వాస పాత్రులకు, యితర పార్టీవారికి ప్రభుత్వ బిరుదులు పొందిన విశ్వాసబంట్లకు, దేశరక్షణాధికారం జాతీయప్రభుత్వం ప్రతిష్ఠాపనవల్ల, హస్తగతం చేస్తే మనం తృప్తిపొందగలచు. అందులకయినా, ప్రభువులు పూనుకుంటారంటే—యిప్పటికాలాంతిప్రయత్నం శూన్యం.

ప్రయత్నంలేకపోగా, పైపెచ్చు అల్పసంఖ్యాకులయిన మతాలవారి సమస్యలు, మహమ్మదీయసమస్యలు, మనలను ముందుగ పక్కరించ మంటారు. అలాంటి పరిస్కారం కేనంతవరకు, అధికారం మనకు హస్తగతంచేసేందుకు అడ్డుని—సాకుగ ప్రభువులు ప్రకటిస్తారు. ఈ మైనారిటీ సమస్యలు, మన లలాటమందే వ్రాయబడలేదు! ఇలాంటి సమస్యలు పోలండు, టర్కీ, జర్మనీ, ఇంగ్లాండు, బల్గేరియా, రుమేనియా వగైరా అన్ని దేశాల్లోవున్నాయి ఆ సమస్యలన్నీ వారి స్వాతంత్ర్యాని కడ్డురాలేదు. నిజం చెబితే ఈ సమస్యలన్నీ, మనకు 1907 లో మింటోప్రభువు శాసనంద్వారా ప్రసాదించారు.

శాసనసభలలో జిల్లాబోర్డు, పురపాలక సంఘాల్లో, ప్రతి ప్రభుత్వసంస్థల్లో ప్రత్యేక స్థానాలు రిజర్వుచేశారు. ప్రాథమికపాఠశాలలుగూడ ప్రత్యేకించి, వారి భాషా విజ్ఞానసరళత ప్రయత్నింపబడింది. కాని అంతటితో తృప్తిపడక ప్రత్యేక హక్కుల నుండి పాకిస్తాన్ వరకు యీ పోరాటం లాగారు. పాకిస్తాన్ పాకిస్తాన్ అని జిన్నా హైసాయిగా కలపరం. మనజాతీయజీవనం తారుమారు చేసింది. పాకిస్తాన్ ముందుగ ప్రసాదిస్తేనేగాని మన జాతీయోద్యమంతో సహకారం చేయ మంటారు. బ్రిటిషుసామ్రాజ్యతత్వంనుండి ఇండియాకు పాకిస్తాన్ రాకముందే జిన్నాగారు పాకిస్తాన్ కోరడం-పెండ్లికి ముందే విడాకు లన్నట్లున్నది. హిందూదేశగ్రామ జీవనంలో, అనుభవం గలిగినవారికి నిజం తెలుసు. ఏయింట కాగాడును పట్టి, అధికారంకోసం పెనుగులాడుతున్న శ్రీ రాజగోపాలాచారిగా రీవిషయ మెందుకు మరి చారో తెలియదు.

ప్రభువుల యిలాంటి వాదనలతో, భారతరాజకీయ, సాంఘికజీవనం కృత్రిమంగా జేసినాడు. మత రాజకీయ సామరస్యం లేకపోతే, స్వాతంత్ర్యం లేదని తేలుపు వీరివాదనకు అర్థంలేదు - హిందూదేశమంటా, రాజకీయసామరస్యం - మన గృహసమస్య, అలాంటి గృహసమస్యలో ప్రభువుల జోక్యమేల? టర్కీలో, అల్పసంఖ్యాకులకు కలిగింపబడిన రక్షణలు, హక్కులు, హిందూదేశంలో కల్పింపబడును. మత, రాజకీయసామరస్య ప్రశ్న, మాన్షిమీదేలేదు. ఇంగ్లాండులోనున్నది.

ఇంతేకాదు నా యుపన్యాసము ముగించుచు సంఘ విషయములందు జరుపుబడుచున్న క్రమించుచు సంస్కరణాభివృద్ధికై నిరంతరము పాటుబడుచున్న శ్రీ అల్లాడి మీరయ్య సభ్యగారిని సభాధిక్రమణము గావింప ప్రార్థించుచున్నాను.

నేరెళ్ల సాంబశివశెట్టిగారి స్వాగతోపన్యాసము

కరీంనగరు, జూను 6:

"ఈ నాటి స్థానమున నిలచి మీ కందరకు స్వాగతమిచ్చు భాగ్యము లభింపజేసిన పరమేశ్వరున కంజలి ఘటించుచున్నాను.

మూడు సంవత్సరముల క్రిందట నెల్లూరు పురప్రముఖులు వైశ్యమహాసభలను మహా వైభవముగ జరిపిరను విషయము వైశ్యలోక మెరుగనిది కాదు. ఆ నాడు జరిగిన 9 వ యువజన మహాసభ ఆహ్వానసంఘము వారు నాకు సహాయ కార్యదర్శిస్థానమునంగి గౌరవించిరి. అది మొదలు ఈ ప్రాంతమున సభలు జరిగించవలయు నన్నదే ఉత్సాహము మాలో ప్రబలి యీ నాడిట్టి పెద్ద ప్రయత్నమునకు నడుము కట్టుకొను సాహసమునకు గురియైనది.

నేటి క్లిష్టపరిస్థితులలో యిట్టి గొప్ప ప్రయత్నమునకు పూనుకొనుట మిక్కిలి సాహసము ద్రవ్యము ఖర్చుపెట్టినను పదార్థములు లభించుటలేదు పదార్థములు లభించినను తెచ్చికొనుటకు రవాణా బొకర్యములు అంతకుమించే లేవు. ఈ పాటిక్షి దినములలో ఇట్టి కార్యమును తలపెట్టి మేము మిక్కిలి శ్రమలకు గురియగుటయే గాక మీ కందరకు శ్రమగల్గించితిమి కడకు మీకు ఆతిథ్యాది సత్కారములైన తగు విధముల జరిగింపలేకపోయినందులకు చింతిల్లుచు మాపల్లకలిగెడు లోటుపాట్లను మీరు దయాహృదయులతో మన్నింపవలయునని ప్రార్థించుచున్నాను.

యువజన మహాసభ ఏర్పడి యిప్పటికి సుమారు 18 సంవత్సరములైనది కాని యింతవఱకు 9 సభలు మాత్రమే జరిగియుండుట యువజనుల మందగమనమును వ్యక్తపరచుచేయగలదు. ధనవసతులుండియు, త్యాగ సాహసము కలిగియు, విద్యావంతులకు ఉత్సాహవంతులకు కొఱతలేకయు కలసభలు వార్షికముగా జరుగకపోవుట శోచనీయము ఇంతటనైనా యుక్త మదగమనమును వీడి ప్రతివత్సరము సభలు జరిగించుటకు నడుముకట్టుడు.

సంఘబలము

మానవుడే సంఘజీవి. సంఘబలము లేనిదే ఏ కార్యమును సాధించుటకు ఎంతటి వానికైనను దుర్ఘటము. కనుక సంఘబలము చేకూర్చుటకు ప్రతి యువకుడు, ప్రతి యువతి సంపూర్ణ కృషి గావింపవలసి యున్నది సంఘబలము నార్జించుటకు కలసభలే సాధనములు. ఏ వ్యక్తిగాని ఉన్నత స్థానమును పొందగోరినేని అట్టి మార్గమును నిర్ణయించు ముఖ్యమార్గములు కలసభ, కానకలసభలు అనవసరమనెడి కతర్కవాదముల పెడచెవిపెట్టుడు. విద్య విజ్ఞానలతకు పట్టుగొమ్మ.

విద్య-విజ్ఞానము

విజ్ఞానమున కొలవాలమైన యీ ఇరువదవ శతాబ్దములో మనవారు తినినంత విద్యా విజ్ఞానార్థనకై పాటుపడవలసిన మన సంఘాభ్యుదయమునకు గొడ్డలిపెట్టు కావున ఇట్టి విషయమును యువకసోదరులెల్లరు గ్రహించి ప్రతి యూర యువజన సంఘములను స్థాపించి తద్వారా విద్యాలయ గ్రంథాలయములను నెలకొల్పవలెను, బీదవిద్యార్థుల సహాయార్థమై భోజన వేతనాది సౌకర్యములను కలిగించు ఏర్పాటులను చేయుట అవశ్య కర్తవ్యమని గుర్తించవలెను.

ఆరోగ్యము

ధర్మార్థ కామమోక్షములనెడు చతుర్విధ పురుషార్థ సాధనమునకు ఆరోగ్యమే మూలాధారము. అట్టి ఆరోగ్యమునకు వ్యాయామము వెన్నెముకవంటిది అట్టి వ్యాయామము లేకుండిన సకల సంపదలుండియు నిష్ఫలము. వ్యాయామము దేశస్వాతంత్ర్య, వైజ్ఞానిక, ఆర్థికాది విషయముల సాధనకు ఆటపట్టు. వ్యాయామము శరీరమును పెంచుటతోనే గాక దానితోపాటు వివేకమును పెంపొందిచ్చునట్టి దిద్దై యుండుట మిగుల శ్రేయోదాయకము. కావునే స్వాతంత్ర్య ప్రభుత్వములగల విదేశములందు సైతము కోట్లకొలది ద్రవ్యమును వ్యయించి ఆత్మరక్షణ, దేశరక్షణల కవసరమైన వ్యాయామమును దినదినాభివృద్ధిగా పెంపొందించుకొనుచున్నారు. మన దేశము పరాధీనమైనదికాన ప్రజలే అట్టి బాధ్యత వహించవలసి యున్నది. కనుక ప్రతి యూరను, ప్రతి పల్లెయందును వ్యాయామ శిక్షణా శిబిరముల నెలకొల్పి మన బిడ్డల వీరాధి వీరులుగా తయారుచేయుట మన వారి కర్తవ్యముగా భావింపవలె.

యువజన మహాసభ శ్రీ కొల్లా కాశీ విశ్వనాథంగారినే తృతీయమున నిద్రాణస్థితి వదలి నిర్మాణ కార్యక్రమసాధనకై ద్రవ్యచూపుచుండుట శ్లాఘనీయమగిన విషయము. మనము తీర్మానించిన పథకార్థ ప్రణాళికను పూరి చేయుటకు యువకరత్నములు యితోధిక శ్రద్ధ వహించుట అవసరమని మనవి చేయుచున్నాను. కేంద్ర సంఘమువారు ప్రచారమును తీవ్రముగ సాగించి సభా తీర్మానములను సత్వరముగా ఆచరణలో పెట్టించుటకు పాటుపడవలెను.

ది ఆంధ్రబ్యాంకి లిమిటెడ్ బందరు

1943 డిశంబరు 31 వ తేదీతో అంతమైన సంవత్సరమున ది ఆంధ్రబ్యాంకి లిమిటెడ్ (బందరు) జరిపిన వ్యాపారంయొక్క లాభనష్టాల నివేదికలో యీ క్రింద వివరాలు తెలుపబడియున్నవి.

ఈ సాలులో బ్యాంకియొక్క నికర లాభం రూ 102892-12-4. గత వత్సరపు నిలవ ముత్తమైన రూ 34-2-6 తో కలిపి యీ ముత్తం రూ 102926-14-10 యగుచున్నది. రిజర్వు ఫండుకు రూ 21140 చేర్చబడెను. 6% (ప్రస్నలేకుండా) డివిడెండు పంచిపెట్టుటకు రూ 32997-3-10 ప్రత్యేకింపబడెను. అదాయపు పన్ను పద్దుక్రింద రూ 4000 డివిడెండు పరిపుష్టినిధికి రూ 80-0 ప్రత్యేకింపబడెను. రూ 789-11-0 నిలవ తేలినది. ఈ సంవత్సరంలో బ్యాంకు వ్యాపారం చాలా లాభకరంగా జరిగెను. దుర్గిరాలలోను గుడివాడలోను యీ బ్యాంకి సబ్ ఆఫీసులు రెండు స్థాపింపబడె. తెనాలిలో ఒక బ్రాంచి స్థాపితమయ్యెను. ఇంకా కొన్ని కొత్త కార్యాలయాలను స్థాపించి బ్యాంకిని అభివృద్ధిలోకి తీసుకురావాలని డైరెక్టరు ఉద్దేశించియున్నారు.

మదరాసు రేడియో

జూన్ 9 శుక్రవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-10 టి. సి. మీనాక్షి. మ॥ 1-0 త్రిలై తెలుగులో ప్రసారం. మ॥ 1-40; 2-30 రికార్డులు. 3-0; రా॥ 7-10 యస్; పట్టాభిరామన్ సా॥ 5-30; రారా శిష్టు గౌరిపతిశాస్త్రి (వీణ) 8-30 సంతలదేవి (మమినాటకం) 9-45 ప్రపంచ వ్యవహారాలు. రా॥ 10-0 జి. ఆర్. పరమేశన్.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులో వార్తలు. సా॥ 6-40 రసతరంగిని. 7-10 గ్రామీయులై కార్యక్రమం. రా॥ 9-20 వి. కే. టి. రాజు (ఏలులబా)

మదరాసు, జూన్ 8:

బంగారు, వెండి: నవరసు 1 కి (ఎల్లరధర) 51-4-0 పెట్టాబంగారు తులం 71-4-0: నీవెండి తులం 100 కి (రెడి) 135-0-0: తులంవెండి 1 కి 1-6 6.

సేల్‌టాక్సు. ప్రత్యేకం.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, జూన్ 7:

న్యూయార్కు ప్రత్తి: జూలై 21.07/21.07 అక్టోబరు 20 43/20 43: డిశెంబరు 20-19 20-19 జనవరి 20-11/20-11 మార్చి 19-92/19-92 మే 19-63/19-63 మిడ్లింగ్ హోజరు 22-03

జూలై (గరిష్టధర) (కనిష్టధర)

జూలై వాయిదా ధరలు

నేటి ప్రారంభం పెం		21 10
నిన్న	,,	20 85
నేటి ముగింపు పెం		21-07
నిన్న	,,	21-08

బొంబాయి మార్కెట్ ధరలు

బొంబాయి, జూన్ 8:

వెండి హాజరు	18 '-2-0
,, సెటిల్మెంటు వాయిదా	181-'4-0
బంగారు హాజరు	78-12-0
,, సెటిల్మెంటు వాయిదా	78-12-0
సవరను	50-13-0

వడ్డీలేని ఋణాలు

రేన్నపురి, జూన్ 6:

జిల్లా వ్యవసాయశాఖోద్యోగులు 1944-45 సం॥నకు విత్తనాలకు ఎరువులకు యిచ్చే ఋణాలు వడ్డీలేకుండా యివ్వాలని ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి.

సిగరెట్లు

మైసూరు సంస్థానమునందు విద్యుచ్ఛక్తి కొడిపోయినందున సిగరెట్ల ఉత్పత్తి తగ్గిపోతేదనియు దేశరాష్ట్రానికి సరిపోవు సరకు సప్లయి కాగలదనియు ఉత్పత్తిదారులు తెలుపుచున్నారు.

ఉచిత సలహా

పండిత ఇ. ఎస్. గోపన్

ఎల్లవిధములైన దీర్ఘవ్యాధులకు చికిత్సచేయుదురు.

గోపన్ కాయసిద్ధి మకరధ్వజము

బలము, ధాతుపుష్టి సజీవత్వమునకు వుపయోగించుడు.

టమిల్‌నాడు ఆయుర్వేదిక్ ఫార్మసీ, లిమిటెడ్.

తపాలాపెట్టె 278,

ఎగ్మూరు :: మద్రాసు.

ఆయుర్వేద ఔషధములు

శాస్త్రోక్త గుణవంతములైన సమస్త ఆయుర్వేదఔషధములు దొరుకుసంస్థ.

చరకాశ్రమము

92, పట్నంబజారు :: గుంటూరు.

మంచి కమీషనుపద్ధతులు గలవు.

* అన్నిచోట్ల ఏజంట్లు కావలయును *

లాభకరమైన యేజన్సీ

మా గొప్పరకము సిగరెట్లు, బూట్‌పాలిష్, సిరావగైరాలకు లోకల్ యేజంట్లు కావాలి. ఒక్కొక నిటిలో ఒక్కొక యేజంటువంతున మాత్రమే నియమింపబడును. వెంటనే వ్రాసుకొనుడు. 2(2-57)

Federal Cigarette Mfg., Co.,
LAHORE.

వార్నియా భేదులు

కంట్రోలు ధరలలో దొరుకును

రూ. 1-4 లకు 5

మహమ్మద్ అహమ్మద్ బ్రదర్స్ - కరాచీ అండ్. కలకత్తా.

HEWLETT'S

హ్యూలెట్సు మిక్చర్

ఎల్లప్పుడు

అజీర్ణము కడుపులోని వ్యాధులకు

ఏవయస్సునవైనను నిరపాయకరమైనది.

70ఏండ్లకుపైగా పేరొందినది

కిమిస్టు లందరివద్దను, బజార్లలోను దొరకును.

K-23

కాపర్ సల్ఫేట్

ప్లాంటేషనులకు, నేతపరిశ్రమలకు, ప్రత్యేకముగా తయారుచేయబడును. క్రిములనుండి కాపాడును.

వివరములకు:—అషర్ అండ్ కో., వడ్గాడి, బొంబాయి 3.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:—సోనవాల యిండస్ట్రీస్, లిమిటెడ్.

ఇతర ప్రావర్తకులు:—ఆస్టాలిక్ ఆసిడ్, పొటాష్ పటికముక్కలు, హైడ్రోక్లోరిక్ ఆసిడ్, ఫెరస్ సల్ఫేట్ వగయిరా.

దక్షిణ యిండియాలో డేలివరీకి ప్రత్యేక యేర్పాటు.

హైదరాబాద్ (డక్కన్) డిల్‌షెడ్‌లో రేపటినుండి గొప్ప ప్రారంభము

KARAGAR PRODUCTIONS

ఏక నూర్

నటీనటులు:

మెహతాబ్, ఉల్లాస్, సాహు మోడక్, నిర్మల, జాగీర్దార్, ఏ. షా మొదలైనవారు.

61 యేండ్ల ముసలి మొనగాడు.....16 యేండ్ల పడుచు పెండ్లాం కథ.

పెంసుసూరు - విజయ థియేటరులో 2-వ నెల యింకను జయప్రదముగా ప్రదర్శింపబడుచున్నది.

త్వరలో విడుదల కానున్న కేంద్రములు

వెల్లింగ్టన్ — మదరాసు | న్యూ లలితా — మైసూరు
సరస్వతి — బెజవాడ | బాలాజి — మెంగుళూరు

కపూర్ చంద్ రిలీజు.

ప॥ గో॥ రైతుల అవసరాలు

'ధాన్యంధరరు. 12 లు ఉండాలి'

పోతునూరు కిసానసభలో 'కమ్యూనిస్టు'ల దౌర్జన్యచర్యలు

(స్వకీయ విలేఖరి)

కమ్యూనిస్టుపార్టీవారి దుండగాలు మినహాయిస్తే జూను 3,4 తేదుల్లో యిచట జరిగిన పశ్చిమ గోదావరిజిల్లా రైతు మహాసభలు చాలా జయప్రదంగా జరిగింది సభకు జిల్లాలో అన్నిప్రాంతములనుండి సుమారు 3000 కు పైగా హాజరైనారు.



మహాసభ సాయంకాలం 6 గంటలకు సభావరణలో శ్రీ కలూరి సుబ్బారావు ఎం. ఎల్. ఎ. గారి అధ్యక్షతక్రింద ప్రారంభమైనది. శ్రీమతి భాగ్యతీజేవి రంగారావు అనారోగ్యంవలన రాజాలనందున శ్రీ గోపరాజు రామచంద్రరావుగారు, రైతుగతాకమును సభావరణలో ఎగురవేశారు.

అనంతరం మహాసభాహ్వాన సంఘాధ్యక్షులైన శ్రీ కొమ్మారెడ్డి బాపయ్యచౌదరిగారు ప్రతినిధులకు స్వాగతమిచ్చినారు. (స్వాగతోపన్యాసం ఇదివరకే ప్రకటింపబడింది.) సభ తిరిగి 4 వ తేదీ యుదయం సమావేశమైంది. శ్రీయుత అయ్యదేవర కాళేశ్వరరావుగారు మన్నగు పెద్దలు సభకు రాజాలక పంపిన సందేశాలు చదువబడిన అనంతరము శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు సభను ప్రారంభిస్తూ రైతులు సంఘీభావముతో కలసి పనిచేయుట అవసరమని చెప్పారు. ప్రస్తుతం ధరల నిర్ణయంలో, ఉత్పత్తిదారుడైన రైతుకు, ఉత్పత్తియైన ఆహారమును కొని అనుభవించు పౌరునకు, నష్టముకాని విధంగా ధరల నిర్ణయం జరుగవలెనని, ఉత్పత్తిదారునికి నష్టకర మగురీతిని ధర నిర్ణయిస్తే ఉత్పత్తికే భంగము వచ్చి, ఆహారము దొరకని సమస్య ఏర్పడుననీ, అనుభవించే వానికి అందనిధర నిర్ణయిస్తే అరాజకం ప్రబలుతుంది కనుక, యిర్వురికి అనుకూలంగా ఉండేలాను ధర నిర్ణయించాలిగాని, మన్నగువచ్చి లాభకీయదలచే కర్తకునికి లాభం కూర్చేవిధంగా చేయరాదని అన్నారు.

శ్రీ కల్లూరి సుబ్బారావుగారి అధ్యక్షోపన్యాసానంతరం, శ్రీమతి కస్తూరిబాయి గాంధి, శ్రీమహాదేవదేశాయి, మన్నగు దేశనాయకుల మరణమునకు, శ్రీ పెన్మత్స పెద్దిరాజు, మన్నగు రైతుసేవకుల మరణములకు సానుభూతిప్రకటన మొకటిన్నీ, మహాత్మాజీ త్వరలో ఆరోగ్యవంతుడు కావలెననిన్నీ, రాజకీయ ప్రతిష్టంభన యున్నంతకాలం రైతుల కష్టములు తీరవుగాన ప్రభుత్వము వెంటనే, ప్రతిష్టంభన అంతంచేసే నిమిత్తం గాంధీజీతో రాజీపడవలసినదనీ, శ్రీమతి కస్తూరిబా స్మారకనిధికి విరివిగా విరాళాలీయవలెననీ తీర్మానాలు గావింపబడినవి.

ధాన్యంధర రు 12/- లుగా నిర్ణయించాలనీ, మురుగుకాలువల మరమ్మతు వెంటనే చేయాలనీ, ప్రాజెక్టుల నిర్మాణం చురుకుగా జరిగించాలనీ, డెల్టాలో అడుమళ్ళ చెర్వులు త్రవ్వటానికి అనుమతించాలనీ, డంటుచీటుకు నీళ్ళియవలెననీ, అధికంగా వ్యవసాయ పనిముట్లు సరయి చేయాలనీ, కృష్ణకాలువక్రింద మెరక బాపతు పల్లమున, పల్లపు ఆయకట్టులో చేర్చవలెననీ, రీమోడలింగు కానిచోట్ల రీమోడలింగు చేయాలనీ తీర్మానాలు గావింపబడినాయి.

ఈ డెల్టాకు అధికనష్టదాయకమైన ప్రపోర్షనేట్ డిస్ట్రిబ్యూషన్ పద్ధతి వెంటనే రద్దుచేయాలనీ, ఈవిధంగా రైతులందరికి గ్రహింపబడిన విధానాన్ని, సమర్థిస్తూ ప్రచారం చేస్తున్న ఈ జిల్లాలో రైతుసంఘమని వ్యవహరించుకొనుచున్న సంఘము రైతులకు సరియైన ప్రతినిధి కాదుగావున, వెనక ఈజిల్లాలో పనిచేయుచున్న జిల్లారైతు సంఘమును పునరుద్ధరింపవలెననే తీర్మానం శ్రీ బుద్ధిరాజు రాజభూషణరావుగారు రూపపాదించారు.

కమ్యూనిస్టుల అల్లరి

అంత శ్రీ గారపాటి సత్యనారాయణగారి తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ తాము నడుపుచున్న రైతుసంఘం బాగుగా పని చేయుచున్నదనిన్నీ, రైతులకు సేవచేయుచున్నదనీ ఎవరైనా కొనాలంటే కమ్యూనిస్టుపార్టీవారా రైతుసంఘమును యిచ్చివేయుటకు సిద్ధముగా యున్నారనీ, అందువలన క్రొత్తగా రైతుసంఘము నొకదానిని పునరుద్ధరింపవలసిన అవసరములేదని ప్రకటించినారు.

తరువాత మంగళంపల్లి చంద్రశేఖర్ గారతీర్మానాన్ని బలపరుస్తూ రైతుసంఘం రైతులదేయని, అట్టి రైతు సంఘమును కమ్యూనిస్టు పార్టీవారు ఎవరుకోరితే వారికి యివ్వడానికి సిద్ధముగా యున్నారని అనటానికి రైతుసంఘంవారి "బాబుపొమ్మా" అని అన్నారు. దీనిపై "బాబుపొమ్మా" అనేపదానికి ప్రేక్షకులుగాయున్న కమ్యూనిస్టు పార్టీవర్గంలోనుండి ప్రతిధ్వనులలో నుంచి ఆక్షేపణ తెలుపబడింది.

యింతలో, ప్రేక్షకులుగాయున్నవారు కొందరు ప్రతినిధుల ఆవరణలోనికి జొరబడటానికి ప్రయత్నించేసరికి, వలంటీర్లు వారిని ఆపేందుకు ప్రయత్నించారు. ఈ ప్రయత్నం రెండుపార్టీల మధ్య త్రోపులాటక్రింద దిగింది. మధ్యవర్తులు అందరినీ విడదీశారు. అంత వెంటనే ప్రేక్షకులుగా కూర్చున్న కమ్యూనిస్టుపార్టీవారు త్వరగా లేచి సభావరణబయటకు వెళ్ళిపోయినారు. అంత వలంటీర్లు, అచటనున్న సభాప్రతినిధులను మరల కూర్చోబెట్టి సభ ప్రారంభించాలని ప్రయత్నిస్తూ యుండగా బయటకులేచివెళ్ళిన కమ్యూనిస్టుపార్టీవారు అదివరకే జాగ్రత్తచేసి యుంచుకొనిన లాటీక్రర్రలను చేబూని, సుమారు ఏబది అరువదిమంది సభపై దొమ్మిగా వచ్చి, ముందు కట్టిన జండాలను, స్వాగతం బోర్డులను పీకివేయ వారంభించారు. వారిని లోపలకు రానీయకుండా సభావరణగేటు వేయటానికి ప్రయత్నిస్తే అది త్రోసివైచి, అచటయున్న వలంటీర్లను కర్రలతో మోది, సుమారొక 15 నిమిషముల కాలము లోపలికి వచ్చుటకు కూడ ప్రయత్నించి, యితరులు గట్టిచే వెడలిపోయిరి. ఈ దెబ్బలాటగా ఆహ్వానసంఘమువారి వలంటీర్లు శ్రీ గారపాటి కృష్ణమూర్తి, శ్రీ గుత్తా శేషగిరిరావు, శ్రీ పెలమాటి లోకరాజు గార్లకు తలపై బలమైన గాయములు తగిలెను. ఇంకనూ యితరులకు కర్రదెబ్బలు తగిలినట్లు తెలిసినది.

ఇది జరిగిన 15 నిమిషములకు మరల భద్రత చేకూర్చబడి సభ మరల ప్రారంభింపబడెను. మిగిలిన తీర్మానములన్నియు సభవారిచే ఏకగ్రీవముగా ఆమోదింపబడెను. ఈ దుడుగుకక్షతనమునకు గురియైన వలంటీర్లకు సభవారి సానుభూతి దెల్పుచూ యొక తీర్మానము గావింపబడెను:

సభానంతరము ఈ వార్త తెలిసికొని, జిల్లా పోలీసు సూపరింటెండెంటు సబ్ డివిజనలు మేజిస్ట్రేటు రెండు బస్సులతో రిజర్వుపోలీసు పోసుమూరు గ్రామంచేరిరి. కాని పరిస్థితులు శాంతించుటచే తిరిగి పంపిరి.

మహాసభ సందర్భమున నిన్న మధ్యాహ్నము గోవాడ గ్రామమువారిచే రైతు బుద్రకథయు రాత్రి ఏలూరు సాహిత్య మండలివారిచే రెండు హాస్యనాటకములును ప్రదర్శింపబడెను.

ఆంధ్ర రైతాంగ విద్యాలయం

'జమీందారీ విధానం తొలగాలి'

విద్యార్థులకు రైతునాయకుల నలహాలు

ఘంటసాల; జూన్ 6:

ఈ 1 వ తేదీన ప్రారంభమైన ఆంధ్ర రైతాంగ విద్యాలయం జయప్రదంగా సాగుతూవుంది. దాదాపు 40 మంది రైతు కార్మిక యువకులు విద్యార్థులుగా చేరినారు.

అనుభజ్ఞులగు రైతుసేవకులు రైతాంగ, రాజకీయ, ఆర్థికసమస్యల గురించి విద్యార్థులకు ఉపన్యాసము లిచ్చుచున్నారు.

అధ్యాపకులు గొర్రెపాటి వెంకట సుబ్బయ్యగారు భారతదేశంలోని జమీందారీలను గురించి ఉపన్యసించుచూ, జమీందారువిధానంవల్ల రైతులకు కలుగుచుండిన అనర్థముల వివరించి, జమీందారీ విధానం అంతరించితేగాని, జమీన్ రైతులకు మోక్షం లేదనీ, అందుకు యువకులు నిరంతర కృషిచేయాలనీ చెప్పారు.

వి. యల్. సుందరరావుగారు "రాయలసీమరైతాంగము - కరువు" గురించి ప్రసంగించుచూ రాయలసీమలో ఇదివరకు కరువువచ్చినపుడు ఆచార్య రంగాగారికృషిని కొనియాడుచూ, కరవునివారణకు ప్రభుత్వంవారు వెంటనే చేయవలసిన పనులను వివరించిరి.

ప్రతిరోజూ సాయంకాలం బహిరంగ సభలు ఏర్పాటు చేయబడుచున్నవి. ఈ సభల్లో చివుకుల వెంకటేశ్వర్లుగారు కమ్యూనిస్టుల విద్రోహచర్యలను గురించి, గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు, ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం గురించిఉపన్యసించారు.

హిమాలయన్ టూత్ పౌడర్



టూత్ పేస్టువలె బ్రష్‌తో వాడవచ్చును. దీనిలో సీసమున్నం పాడి లేదు. దంతవైద్యులు ఆమోదించినది. దంతవ్యాధి, చిగుళ్లనుండి రక్తం కారుట, నోటిదుర్వాసన వగైరాలు పోగొట్టును. ప్యాకెట్లలోను, సీసాలలోను దొరకును.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
యూనివర్సల్ యేజన్సీస్,
4, బందరు వీధి, మద్రాసు.
ఆంధ్రజిల్లా లన్నిటిలోను ఏజంట్లు కావలెను.

"లివరైట్స్"
పిల్లల కడుపులో బల్లవ్యాధికి

స్టెర్లింగు ఋణం

ఎగ్గొట్టాలను ఆంగ్లఆర్థిక వేత్తల ప్రకటనలు

సర్ షణ్ముగంచెట్టిగారి ఖండనము

మదరాసు, జూను 7:

శ్రీ సర్ ఆర్. కె. షణ్ముగం చెట్టిగారు అమెరికాలో జరుగు ప్రపంచ ఆర్థిక మహాసభకు భారతీయ ప్రతినిధి 18 వ తేదీన మదరాసు విడుతురు. నేడు వారు పత్రికా పత్రినిధులతో ముచ్చటించుచు, ఇంగ్లండు ఇండియాలకు గల ఆర్థిక లావాదేవీలను గూర్చి ఆంగ్ల ప్రముఖుల ప్రకటనలను యిట్లు తెలిపిరి:—

కొంతకాలంనుండి ఎకనమిష్టు, మాంచెస్టరు గార్డియను పత్రికలు ఇంగ్లాండులో మిగిలియున్న స్టెర్లింగు బాలెన్సులను గూర్చి (ఇంగ్లాండు ఇండియాకు యివ్వవలసిన మొత్తం) వ్రాస్తున్న ధోరణి నాలశోచనీయంగా నుంది. ఇంగ్లాండు బాకీయున్న మొత్తం అంతా ఎగ్గొట్టే బెదిరింపు కూడా ఆ పత్రికలు చేస్తున్నవి. యుద్ధవ్యయం పంచుకోడంలోగూడ ఇంగ్లాండు ఇండియాకు చాలా బౌదార్యం చూపి లాభం చేయుచున్నదని ఆ పత్రికలు వ్రాస్తున్నవి ఈ అభిప్రాయం ఇంగ్లాండులో అధికారుల అభిప్రాయం కాకపోవడం ఒక మేలే.

కాని కేన్సువంటి ప్రభువుకూడ అటువంటి అభిప్రాయం ప్రకటించుట సరికాదు కేన్సుగారు బ్రిటిషు ఆర్థిక వేత్తలలో ప్రముఖులు. కనుక వారి అభిప్రాయాన్ని బ్రిటిషు ప్రభుత్వం శ్రద్ధతో గమనించుట సహజం. ఈ ప్రకటన ఇండియాలో ఆందోళన కలిగించింది. ప్రపంచ ఆర్థికసభ జరుగనున్న యీసమయమున, ముందుగనే బాధ్యతగల కేన్సువంటి ప్రముఖులు యిట్టి అభిప్రాయం ప్రకటించుట భావ్యంకాదు.

సాధారణంగా స్టెర్లింగు నిలువా పరిష్కారాలు యిటువంటిసభల కార్యక్రమంలో చేర్చబడవు. యిపుడు ప్రకటింపబడిన ఇంగ్లాండు అమెరికాల ఒడంబడికలో, యీ విషయం చేర్చబడలేదు. అయినప్పటికీ స్టెర్లింగు బాలెన్సుల వినియోగంగూర్చి యీ సభలో చర్చించమని భారతీయ ప్రతినిధులు కోరవచ్చును.

వాణిజ్యమండలి విజ్ఞప్తి

పాట్నా, జూను 5:

భారతదేశమునకు బ్రిటనువల్ల రావలసిన బాకీమొత్తములను భారతదేశానికి చెల్లింపబడే ఏర్పాటుచేయకపోతే భారతదేశము యొక్క పరిశ్రమలు వృద్ధిలోనికిరావు అని బీహారు వాణిజ్యమండలి ఇండియా గవర్నమెంటు కొక లేఖను వ్రాసెను.

వ్యవసాయశాఖకు ప్రత్యేక అడ్వైజరు నియామకం

వెంటనేజరగాలని శ్రీరామచంద్రారెడ్డి హెచ్చరిక

ప॥ గో॥ జిల్లా డెల్టా రైతుమహాసభా సమావేశం

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, జూన్ 6: ద్వితీయ గోదావరి వెస్టరన్ డెల్టా రైతు మహాసభ జూన్ 3-వ తేదీన పోతునూరు గ్రామంలో జయప్రదంగా జరిగింది.

ఉదయమే పశ్చిమ గోదావరి జిల్లా రైతు మహాసభాధ్యక్షులు శ్రీ కల్లూరి సుబ్బారావుగారిని, గోదావరి వెస్టరన్ డెల్టా రైతుల మహాసభాధ్యక్షులు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారిని, డెల్టా రైతు మహాసభాప్రారంభకులు శ్రీ రా॥బ॥ కళ్ళి చిట్టిఅబ్బాయినాయుడుగారిని చేతిపరిశ్రమల ప్రదర్శన ప్రారంభకులు శ్రీ కలగర నాగభూషణం చౌదరిగారిని ఊరేగించిరి.

ఊరేగింపు ప్రారంభింపకుండగా, కొందరు యువకులు తమ ఎడ్లబండాలతో కూడ, ఊరేగింపునందు వాల్గొనెదమని రాగా, ఎడ్లబండాలతో ఊరేగింపునందు పాల్గొనరా దనియు, వలసిన, ఊరకేగాని, నిజమైన రైతు పతాకమైన నాగలిచిహ్నము గల త్రివర్ణపతాకములతో పాల్గొనవచ్చునని యు, ఆహ్వానసంఘమువారు తెలియజేసిరి. దానిపై ఆ యువకులు పాల్గొనుటకు నిరాకరించిరి.

అనంతరం, సుమారు 10 గంటకు, మహాసభనిమిత్తం నిర్మింపబడిన విశాల మగు పందిరిలో సభ ప్రారంభమైనది. ప్రార్థన యనంతరము, పోతునూరు పంచాయతీ బోర్డువారు శ్రీ రామచంద్రారెడ్డిగారికి, శ్రీ కల్లూరి సుబ్బారావుగారికి స్వాగతములు సమర్పించిరి. తరువాత, గోదావరి వెస్టరన్ డెల్టా రైతుసంఘము తరఫున అధ్యక్షుడు శ్రీ జవ్వాది లక్ష్మయ్యగారు, శ్రీ రామచంద్రారెడ్డిగారికి స్వాగతపత్రము సమర్పించిరి.

చేతిపరిశ్రమల ప్రదర్శనం

శ్రీ కలగర నాగభూషణం చౌదరిగారు చేతిపరిశ్రమల ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ, నూటికి 90 పైగా గ్రామములలో జీవించు భారతీయప్రజల ఆర్థికాభివృద్ధికి గ్రామపరిశ్రమలు, చేతిపరిశ్రమలు ఎంత ముఖ్యావసరమో వివరముగా సోదాహరణముగా ఉపన్యసించిరి.

మహాసభాహ్వానసంఘాధ్యక్షులైన శ్రీ జవ్వాది లక్ష్మయ్య నాయుడుగారు, నాయకులకు సభాప్రతినిధులకూ స్వాగతమిచ్చిరి. (వీరి స్వాగతోపన్యాసం మంగళవారం పత్రికలో ప్రకటింపబడింది.)

రా. బ. కళ్లిచిట్టి అబ్బాయినాయుడుగారు సభను ప్రారంభించుచు రైతులలో అనునిక వ్యవసాయ పద్ధతులు వ్యాప్తి నొందుటవసర మనియూ, అందులకు స్కూలులు హైస్కూలు స్టాండర్డుకు సమానమైన వ్యవసాయవిద్యను గరపే, వ్యవసాయ పాఠశాలలు ఏర్పరుపబడవలెనని చెప్పిరి.

రామచంద్రారెడ్డిగారి అధ్యక్షోపన్యాసము

అధ్యక్షులు శ్రీ బి. రామచంద్రారెడ్డిగారు తమ అధ్యక్షోపన్యాస మొసంగుచూ వెనక 1929-30 లో, ఉభయగోదావరి, కృష్ణా జిల్లా లరీసెటిల్మెంటు సందర్భమున నియమింపబడిన ఆర్థిక పరిశోధన కమిటీలో తాము సభ్యుడుగా పనిచేసియుండుటచే, ఈ డెల్టా పరిస్థితులు తాము తెలిసికొన నిచ్ఛగించుచున్నామనియు, అప్పటినుండి యిప్పటివరకూ ఈ డెల్టా పరిస్థితులలో అభివృద్ధి ఏదైన గలిగినదేమో కూడ తెలిసికొన గోరుచున్నామనియు దెల్పిరి. రైతు సమస్యల విషయమై ప్రభుత్వమువా రవలంబించుచున్న యుదాసీనత విషయమై తమ విచారము దెల్పుచూ, శ్రీ రెడ్డిగారు, ప్రభుత్వమువా రేవిధముగా ఆరోగ్యస్వామియుద లియార్ కమిటీ నివేదికను మృతాక్షరముక్రింద పరిగణించివైచినదీ దెల్పిరి. తరువాత 1944 సెటిల్మెంటుకు పూర్వమున్న శేట్లనే అంగీకరింపవలసినదని మార్టుబాంక్స్ కమిటీవారు గావించిన సూచనకు ఇంటర్ మంత్రివర్గమువా రామోదించిరి. అంతేకాకుండ వారు, ఇకముందు రీసెటిల్ మెంట్సు ఉండరాదని, అప్పటికి వేసిన రీసెటిల్ మెంటు టాక్సు రెమిషన్ నిమిత్తం 75 లక్షల రెమిషను మంజూరు చేసిరి. గాని ఈ సంవత్సరము ప్రభుత్వమువా రకస్మాత్తుగా ఈ రెమిషను తీసివేసి, పన్ను వసూలు చేయవలసినదిగా ఉత్తర్వు లిచ్చియున్నారు. అదీకాక కొన్ని జిల్లాబోర్డులు ఆర్థిక పరిస్థితి బాగుగా లేనందున రూపాయకు 12 లేక 13 పైసల విద్యాపన్నుకూడ వేసినవి. ఈ విధముగా పెన్సు అధికంచేయుటకు, కొన్ని బోర్డులు అంగీకరింపకపోతే, ప్రభుత్వమువారు బలవంతముమీద ఆ బోర్డులకు పన్ను వేయునట్లు శాసించిరి.

అదివరకే రైతు తన జీవితావసరములు, వ్యవసాయపనిముట్లు, భర్చులు, ఎరువులు, విత్తనములు, పశువులు, కట్టెలు, కూలీ సరఫరా మొదలైనవన్నియూ అనేకరెటు హెచ్చి, కృంగి కృశించుచుండగా 100 కి సుమారు 20 వంతులు ఈ విధముగా పన్ను అధికంచేయుట ఆతని ఆర్థికస్థితిని మూలమట్టమునకు కృంగదీసిన పద్ధతి ఏర్పడినది ఒకవంక రైతుకు అధికాహారోత్పత్తి చేయవలసినదిగా కోరుచూ, మరొకవంక రైతునకు కావలసిన పదుపాయము లేకయూ యీయకుండ ఆతనిని నిరుత్సాహ మొనర్చు ద్వంద్వవిధానము ప్రభుత్వ మవలంబించుట శోచనీయ మనిరి. అధికాహారము నుత్పత్తి చేసినందువలన రైతు ఆర్థికస్థితి ఏమాత్రము అభివృద్ధి జెందకపోగా జరిగిన దేమన, ఆతని భూమి అంతకంతకు నిస్సారమై, నీరసమైపోవుచున్నది. ఈభూమి సారవంతముగా చేయు అవకాశములు కల్పింపబడుచున్నవా యనిన అదియు సున్నయే ఐననూ, దేశరక్షణార్థము, దేశములో కొరతకు రాకుండ, ప్రజలందరిని ఆకలినుండి రక్షించే నిమిత్తము రైతు తన అధికాహారోత్పత్తిని నిరాటంకముగా సాగింపవలెనని కోరుచున్నామని నుడివిరి. తరువాత శ్రీ రెడ్డిగారు రైతులు తమలో సక్రమమైన సంఘ మేర్పరుచుకొని, తమ కష్టనిష్ఠుల సరియగు విధానమున దెలియపర్చుకొనుకున్నచో, ఆతని కోరిక ఎంతన్యాయమైన దైననూ ఫలప్రదము కానేరదనిరి తరువాత శ్రీ రెడ్డిగారు, రైతు ఆర్థిక దుస్థితివలననేమి, యుద్ధకారణముల వలననేమి పసుసంపద నశించుచున్న విధమును దెలిపి, రైతులు తగుశ్రద్ధ వహింపనిచో, వ్యవసాయము పసువులు లేక మూలపడునని.

శ్రీ రెడ్డిగారు వ్యవసాయ పునర్నిర్మాణమున కవసరమైన, ప్రస్తుత డెల్టాల అభివృద్ధి, క్రొత్తడెల్టాల నిర్మాణము, ధాన్యమునకు కనీసధర నిర్ణయించుటయొక్క అవసరము, ఎరువుల యుత్పత్తి, మున్నగు విషయముల వివరించిరి. దేశమునకు ముఖ్యమగు వ్యవసాయశాఖను బాగుగా నిర్వహించుటకు, ప్రత్యేక మొక అడ్వైజరు నియమింపబడవలె ననియు, యుద్ధానంతర పునర్నిర్మాణము నిమిత్తం యిప్పటి నుండియూ, స్థానికపరిస్థితులను పరిశోధనల పల్పి, లోపములు గమనించి, అభివృద్ధిదాయకములకు సూచనలను గావించుటకు తగిన సంఘముల నియమించు టవసరమని యూ నుడివిరి.

ఉపన్యాసము ముగించుచూ రైతులు రాజకీయ సాంఘిక విశేషముల ప్రకారము పార్టీలుగా చీలక సంఘీభావముతో మెలగవలెనని రామచంద్రారెడ్డిగారు సలహా నిచ్చిరి.

తీర్మానముల చర్చ ప్రారంభమగుటకు పూర్వము గోదావరి వెస్టరన్ డెల్టారైతు సంఘ కార్యదర్శిగారైన శ్రీ మంగళంపల్లి చంద్రశేఖర్‌గారు ఈ జిల్లా రైతుసంఘము ఏపరిస్థితులలో ఏర్పరచబడినది. ఇదివరకు చేసిన కృషి మున్నగు విషయములు దెల్పిరి.

ఈ క్రింది తీర్మానము లేకగ్రీవముగా మహాసభవారిచే అంగీకరింపబడెను.

తీర్మానాలు

1. గోదావరి వెస్టరన్ డెల్టారైతులు ఆనకట్ట కట్టినవాట నుండియు, ముఖ్యముగా లోకలైజేషను స్కీమును ప్రభుత్వమువా రమలులో పెట్టినవాట నుండియు, ప్రస్తుతపుట రెండవపంట సాగుల విషయములో అనభవించుచున్న "హెడ్ స్లూస్ నుండి నిరాటంకముగా నీటిని తీసికొనవలసి వచ్చుటకు భంగకరమైనట్టి ప్రపోర్షనేట్ డిస్ట్రిబ్యూషను" పద్ధతిని అమలులో పెట్టుటవలన ఈ డెల్టా రైతులకు అధిక నష్టము వాటిల్లినందున సదరు ఉత్తరువులు అన్యాయమని ఈ సభవారు తమ తీవ్ర అసమ్మతిని వెలిబుచ్చుచూ, ఆయుత్తరువులను వెంటనే రద్దుచేయవలసినదని ఈ సభవారు కోరుచున్నారు.

2 ప్రభుత్వమువా రీడెల్టాలో ముగుసుకాలువల మరమ్మతునిమిత్తం ఒక ప్రణాళికను మంజూరుచేసియూ, దాని నమలులోనికి తీసికొనిరాక వాయిదా వేయుచున్నందున, డెల్టాలో అధికనష్టము కల్గుచున్నది. గాన ఆ ప్రణాళిక వెంటనే అమలులో పెట్టవలెనని కోరుచున్నారు.

3. రైతు ఆర్థికస్థితి అభివృద్ధిచెందినదను కారణమున, యిదివరలో నిలుపుదల చేసిన రూపాయకు మూడణాల పన్నును ఈ సంవత్సరం వసూలుచేయుట అన్యాయమనియు, రైతు జీవితావసరపు ఖర్చులు, వ్యవసాయఖర్చులు, వ్యవసాయ పనిముట్లు వీని ధరల పెరుగుదలతో రైతు ధాన్యపుధర పెరుగుదల పోల్చిచూచిన రైతుస్థితి మరింత దుర్భరమైనదనియు, అందువలన ఈ హెచ్చుపన్ను వసూలు నిలుపుదల చేయవలెనని ప్రభుత్వమును కోరుచున్నారు.

4 ధాన్యపుధర, బియ్యపుధరలను నిర్ణయించుటలో ప్రభుత్వమువారు రైతులను సంప్రతించకుండ చేసినందుల కీ సభవారు తమ అసమ్మతి దెల్పుచూ, ప్రభుత్వమువారు ధరలను నిర్ణయించునపుడు రైతుజీవితావసరములు, వ్యవసాయపనిముట్లు వగైరాల ధరల పెరుగుదల ప్రమాణమునుబట్టి ధాన్యపుధర నిర్ణయింపవలెనని నెల్లూరు, గుంటూరు, కృష్ణాజిల్లాలలో వున్నట్లు ధాన్యపుధర కనీసము 166 పౌ॥ బస్తా 1 కి రు 12 లుండునట్లు నిర్ణయింపవలసినదనియు ఈ సభవారు కోరుచున్నారు.

5. ప్రభుత్వమువారు ప్రస్తుతం సప్లయి చేయుచున్న వ్యవసాయపనిముట్లే జిల్లా అవసరముల కెంతమాత్రము సరిపోవనందున, అవసరములకు తగినన్ని పనిముట్లను, వ్యవసాయ శాఖద్వారానూ, సహకార సంఘముల ద్వారానూ, సప్లయి చేయవలసినదని కోరుచున్నారు.

6. మంజూరు కాబడిన అధికాహారోత్పత్తి ప్రాజెక్టులను వెంటనే అమలులోనికి తేవలెననియు, ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డువారి సూచనలను పాటింపవలెననియూ, మహాత్మాజీకి త్వరలో ఆరోగ్యము కలుగవలెనని భగవంతుని ప్రార్థించుచు తీర్మానములు గావింపబడెను.

సాధన ఔషధాలయం ఢక్కా (బెంగాల్)

అధ్యక్ష డాక్టర్ లోకేశ్వరేంద్రఘోష్, ఎం.డి. ఎఫ్. సి. ఎస్. (లండన్), ఎం. డి. ఎస్. (అమెరికా) పూర్వం బగల్పూరు కాలేజ కెమిస్ట్రీ ప్రొఫెసరు.

సోల్ ఏజంటు:
తడవర్తి రామమోహనరావు.
ప్రొప్రయిటరు.
శ్రీనివాస మెడికల్ ఫ్యాన్సీ మార్టు.
(రేపల్లె).

మద్రాసురాష్ట్రమునకు, సంస్థానములకు సోల్ ఏజంట్లు:

శ్రీనివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీ మార్టు
31-A, జనరల్ పాటర్సురోడ్ (భారత్ బిల్డింగ్స్ ఎదురుగా) మద్రాసు.

ఇచ్చట శాస్త్రీయమైన చూపయుర్వేద ఔషధములన్నియు విక్రయించబడును. ఉచిత వైద్యసలహా యిచ్చుటకు, సాహిత్యోపాధ్యాయులగు ఆర్. కె. విశ్వనాథ్, వైద్యశాస్త్రి, కవిభూషణగారు, ఢక్కా (బెంగాల్) నియమింపబడిరి. అన్నిసగరములకు, ఏజంట్లు, స్టాకిస్టులు కావలెను.

వివరములకు: హెడ్ ఆఫీసు: రేపల్లె (గుంటూరు).

9-6-44 రాజా డైమండ్ ఇండస్ట్రీవారి

కామధేనుమార్కు వజ్రములు

TRADE MARK

RANGOON
KAMADHENU MARK
CHEMICAL DIAMONDS

REGISTERED

ప్రస్తుతకాలపు నవీననగలకు మిక్కిలి పొందికగలిగియున్నవి. మా బ్రేడ్ మార్కు సీల్‌పాకెట్లను గమనించికొనుడు. ప్రతి షరాబువ్యాపారులయొద్దను దొరకును.

Prompt attention to V. P. P. orders.

రాజా డైమండ్ ఇండస్ట్రీ,
పెద్దబజారు, :: తిరుచినాపల్లి.

పార్టనర్లు: { ఎం. రామస్వామి చెట్టియార్, ఆర్. సౌరిరాజు, ఆర్. గోవిందరాజులునాయుడు, ఎన్. రామచంద్రన్ పిళ్ళ.

దగ్గులకు, రొమ్ము పడిశములకు, గొంతునొప్పులకు చికిత్స



గొంతు, ఊపిరితిత్తుల బాధలకు కారణమగు క్రిములను గాలితోపాటు లోనికి పీల్చినట్లుగానే వాటిని నిర్మూలించుటకు గూడ ఔషధమును పీల్చవలెను. పెప్సు యిట్టి చికిత్సను చేయును.

పెప్సు మీనోటిలో కరిగినపుడు అందలి ఔషధసారములు మీ శ్వాసతో కలిసి పైన బొమ్మలో చూపినట్లు (1) ఊపిరితిత్తులలోనికి పోవును. ద్రవౌషధములు కడుపులోనికి పోవును. (2) పెప్సు ఈవిధముగా గొంతును శుభ్రపర్చి రొమ్ముపడిశము నివారించును.

పెప్సు గ్లాస్ సీసాలలో స్యాకింగు చేయబడి సీలుచేయబడును. కార్కుస్క్రూ, ఉపయోగించు విధానంగూడ పంపబడును.

ఏజెంట్లు:- మెసర్సు దాదా అండ్ కో., పి. టి. మద్రాసు.

పెప్సును నేవించుడు.

PEPS

క్రిమిసంహారకమగు అమ్రూణనుళికలు.

Edited, Printed & Published bp S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty Street, G. T., Madras.